
2లో...

## రైతుల సమస్యల పరిష్కారం కోసమే వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాలు

-ఆలేరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సూర సుమలత

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 29, ఏప్రిల్ 2023 16 పేజీలు





# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె



సర్వీస్ క్రమబద్ధీకరించాలని పోరు

మండల పరిషత్ కార్యాలయాల ముందు నిరసన

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1456 మంది కార్యదర్శులు

**నడిగూడెం/భువనగిరి, ప్రభాతవార్త :** నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలం పూర్తి అయినందున ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలంటూ సర్వీస్ క్రమబద్ధీకరించాలని జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆయా మండల పరిషత్ కార్యాలయాల ముందు నిరవధిక సమ్మెను ప్రారంభించి నినాదాలు చేశారు. వేతనాలను పెంచిన ప్రభుత్వం సర్వీస్ క్రమబద్ధీకరణ విషయంలో తాత్సారం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నియామకం చేసేటప్పుడు మూడేళ్లు ప్రొబేషన్ కాలమని ప్రకటించి ఆ తరువాత మరో సంవత్సరం పెంచి సమస్యను పరిష్కరించకపోవడం అన్యాయమని వారు అంటున్నారు.

2లో...




వివరాలు 2 లో..



# అసమర్థ కేసీఆర్ సర్కార్‌ను గద్దె దించాలి

**పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని దద్దమ్మ ప్రభుత్వం**

**నిరుద్యోగ నిరసన సభలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి**

నల్లగొండటౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో పరీక్షలు నిర్వహించలేని, ఉద్యోగాలు భర్తీ చేయలేని అసమర్థ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగాన్ని ఊడగొట్టి, ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు తెలంగాణ నిరుద్యోగ యువత,ప్రజానీకం సిద్ధంగా ఉండాలని టిపిసిసి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ నుంచి శుక్రవారం నల్గొండ పెద్ద గడియారం సెంటర్‌వరకు నిర్వహించిన నిరుద్యోగ నిరసన ర్యాలీ ముగింపు సభలో రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల పరీక్షలను సక్రమంగా నిర్వహించలేని దద్దమ్మ ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని పేర్కొన్నారు. బంగారు తెలంగాణల ఎక్కడ జరిగిందో తెలపాలని కొడుకు టాటా, ముఖ్యమంత్రి కేసీఆర్ చార్లెస్ శోభరాజ్ మారారన్నారు. నీళ్లు నిధులు, నియామకాలతో ఏర్పడిన రాష్ట్రంలో నీళ్లు జగన్‌రెడ్డి, నియామకాలు కెసిఆర్ కుటుంబం అనుభవిస్తున్నాయని విమర్శించారు. పేపర్ లీకేజీలతో నిరుద్యోగ యువత బాధలలో

2 లో..




## ఓటు హక్కుపై అవగాహన కల్పించండి

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు**

సూర్యాపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

ఓటు హక్కుపై ప్రజలను చైతన్యపరిచి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఎస్. మోహన్‌రావు తెలిపారు. ఓటరు జాబితాలో చేపట్టే మార్పులు చేర్పులు నిరంతరం ప్రక్రియ అని కలెక్టర్ స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్ నందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావుతో కలిసి మాట్లాడుతూ


2లో...



## మోడల్ పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి

**కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

మన ఊరు మన బడి, మన బస్తీ మన బడి కార్యక్రమం కింద ఎంపిక చేసిన మోడల్ పాఠశాలలో పనులు త్వరగా పూర్తి చేసి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో మన ఊరు మన బడి, మన బస్తి మన బడి కార్యక్రమం కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో పెండింగ్ పనులపై పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, విద్య, మౌలిక వసతులు, ఆర్‌డబ్ల్యూఎస్, శాఖల ఈఈలు, డి.ఈలు, ఏఈలు, ఎంఈఓలతో సమీక్ష సమావేశం

## అసమర్థ కేసీఆర్ సర్కార్‌ను గద్దె దించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఉంటే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆత్మీయ సమ్మేనాల పేరుతో యువతను మత్తులో దించుతూ పెడదోవన పట్టిస్తున్నారని విమర్శించారు. పోరాట స్ఫూర్తి కలిగిన నల్గొండ జిల్లాలో కాంగ్రెస్‌పార్టీకి 12 అసెంబ్లీ స్థానాలు గెలిస్తే రాష్ట్రంలో మిగతా నియోజకవర్గం చేసేందుకు అగ్రనాయకత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్లను తరిమికొట్టిన జిల్లా నుండే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టే నల్గొండ జిల్లా నే నాంది పలుకుతుందన్నారు. జిల్లాను నడిపించే మంత్రి అసమర్థుడని ఆయన వల్ల జిల్లాకు ఎలాంటి లాభం లేదన్నారు. 1969లో తొలి దేశ ఉద్యమంలో కొండ లక్ష్మణ్ బాపూజీ తన పదవులకు రాజీనామా చేస్తే, మలిదశ ఉద్యమంలో నల్లగొండ జిల్లా నుండి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన మంత్రి పదవి రాజీనామా చేసిన గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు. జిల్లాలో ల్యాండ్ మైన్ వైన్స్,ఇసుక మాఫియా రాజ్యమేలుతుందని దీనిని అరికట్టడంలో పోలీసులు విఫలం చెందారని విమర్శించారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో యువత ఆశలన్నఅడియాసలయ్యాయన్నారు.

అంతకుముందు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో విద్యార్థులను కలిశారు. అనంతరం మర్రిగూడ బైపాస్ నుండి వేలాది కార్యకర్తలు నడుమ గడియారం సెంటర్‌వరకు పాదయాత్ర నిర్వహించారు. సందర్భంగా గడియారం వద్ద ఏర్పాటుచేసిన నిరసనసభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అసమర్థత వల్లే టీఎస్ పీఎస్సీ ప్రశ్నపత్రాలు లీకయ్యాయని ఆరోపించారు. 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడొ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ఆవిర్భావం నాటికి1.07 లక్షల ఉద్యోగ ఖాళీలున్నాయని ఏడాదిలోనే భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చెబితే నిరుద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలన పూర్తయ్యేనాటికి రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు బిశ్వాల్ కమిటీ నివేదిక ఇచ్చిందని పేర్కొన్నారు. చివరకు 80వేల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం ప్రకటనలు విడుదల చేస్తే సీఎం కేసీఆర్ మారారని అనుకున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన నోటిఫికేషన్లో కొంతమందికైనా ఉద్యోగాలు వస్తాయని భావిస్తే.. ప్రశ్నపత్రాల లీకేజీలతో నిరుద్యోగుల భవిత ప్రశ్నార్థకమైందన్నారు. పదో తరగతి, టీఎస్ పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారాన్ని కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పోరాటంతో ఎట్టకేలకు లీకేజీ వ్యవహారంపై విచారణ చేపట్టిందని తెలిపారు. దొంగతనం చేసినోళ్లను పట్టుకోవాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని తనకు నోటీసులిచ్చారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ఇప్పటికే తనపై 132 కేసులు ఉన్నాయని అయినా తలవంచనని స్పష్టంచేశారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవడంలో బీఆర్ఎస్ విఫలమైందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిరుద్యోగ యువత సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూనే ఉందని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏడాదిలోపే 2 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడుతున్నప్పుడు చదువుకున్న నిరుద్యోగ యువకుల వయస్సు 25 ఏళ్లు అని ఇప్పుడు వారి వయస్సు 35 దాటిందని అన్నారు. వారిలో చాలా మందికి ఇప్పటివరకు ఉద్యోగాలు లేకపోవడంతో వివాహం చేసుకోలేకపోయారని చెప్పారు. సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులందరికీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎంపీలుగా రాజకీయ ఉద్యోగాలు లభించాయని మండిపడ్డారు.

మాజీ పీసీసీ అధ్యక్షులు,నలగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తంకుమార్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ హామీ ఇచ్చిన మేరకు తెలంగాణలోని 30 లక్షల మంది నిరుద్యోగ యువకులకు ఒక్కొక్కరికి రూ. 1.60 లక్షలు నిరుద్యోగ భృతి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాలు మార్కెట్‌లో అమ్ముడవుతున్నాయని మండిపడ్డారు. ప్రశ్నపత్రాలను భద్రంగా ఉంచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు."పదో తరగతి పేపర్ లీక్ చేశారనే ఆరోపణతో అరెస్టయి జైలుకు పంపబడిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టు అయిన మరుసటి రోజు జైలు నుండి బయటకు వచ్చారు. అయితే టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ సభ్యులను వారం రోజుల పాటు జైల్లో ఉంచారు. దీంతో బీఆర్ఎస్, బీజేపీకి చాలా విషయాల్లో స్నేహపూర్వక అవగాహన ఉందనే విషయం బట్టబయలైంది అన్నారు.

భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కర్ణాటకలో బీజేపీ వాళ్లు 40శాతం తీసుకుని ఇంటికి పోతున్నారు. తెలంగాణలో 30 శాతం కమీషన్ తీసుకుంటున్నారు.. వీళ్లను కూడా ఇంటికి పంపాలన్నారు. ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని తెలిసినా చర్యలు తీసుకోరా? సస్పెండ్ చేసే దమ్ము లేదని విమర్శించారుమంత్రి జగదీష్ రెడ్డికి మొయినాబాద్ లో 80 ఎకరాల ఫాంహౌస్ ఎలా వచ్చింది? రెండుపూటలా తినడానికి తిండిలేనోడు.. స్కూటర్ లేనోడికి ఇదంతా ఎలా వచ్చింది? 10 ఎకరాల్లో బావి తవ్వాడంట. బోర్లన్నీ ఎండిపోయాయని జనం నా దగ్గరకు వచ్చారన్నారు. నాగారం ఊరిలో 5 ఎకరాల్లో ఇల్లు కట్టాడు. కేసీఆర్ ఫాంహౌస్ కంటే పెద్ద ఇల్లు కట్టాడు.. చిన్నపాటి వర్షం వస్తే ఆ ఊరు మునుగుతుంది. కానీ, కోట్లు పెట్టి ఈయన ఇల్లు కట్టుకున్నాడని విమర్శించారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేసి కొత్త బోర్డును నియమించాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ దత్తత తీసుకున్న నల్గొండ నియోజకవర్గం ఇన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టారో తెలపాలని అన్నారు. జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గురించి మాట్లాడి వారిని గొప్పవారిని చేయాలన్నారు. ముస్లింలకు కాంగ్రెస్ నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిందని గుర్తుచేశారు. ముస్లిం రిజర్వేషన్ కోటాను 12 శాతానికి పెంచుతామని బీఆర్ఎస్ హామీ ఇచ్చి నేటికీ చేయలేదని విమర్శించారు. మరోవైపు బీజేపీ ముస్లిం రిజర్వేషన్లను తొలగిస్తామని చెబుతుందన్నారు. ముస్లింలు ఎటువైపు ఉండాలో నిర్ణయించుకోవాలని కోరారు. ఈనిరసన సభలో మాజీ రాజ్యసభసభ్యులు హనుమంతరావు, మాజీమంత్రి పుష్పలీల, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బొలుగురి వెంకటేష్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, చెవిటి వెంకన్న, కుంభం అనిల్‌రెడ్డి, చెరుకు సుధాకర్, దుబ్బాక నర్సింహారెడ్డి, దైద రవీందర్, తండు సైదులుగౌడ్, సుంకరబోయిన నర్సింహయాదవ్, గుమ్మల మోహన్‌రెడ్డి, పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె

(మొదటి పేజీ తరువాయి..)

2018లో ప్రభుత్వం జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నియామక ప్రక్రియ ప్రారంభించింది. 2019, ఏప్రిల్ 12న వారు విధుల్లో చేరారు. ప్రొబేషన్ కాలాన్ని మూడేళ్ల నుండి నాలుగేళ్లు పెంచుతూ ప్రభుత్వం జీవో 26ను 15 జూలై, 2021న జారీ చేసింది. ప్రొబేషన్ కాలం పూర్తి అయినప్పటికీ ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వకుండా సర్వీస్ క్రమబద్ధీకరించకుండా కాలయాపన చేయడాన్ని జూనియర్ పంచాయితీ కార్యదర్శుల రాష్ట్ర అసోసియేషన్ తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలోనే రాష్ట్ర అసోసియేషన్ సభ్యులు ఈ నెల 13న రాష్ట్ర పంచాయితీరాజ్ కమీషనర్‌కు సమ్మె నోటీస్ ఇచ్చారు. నాటి నుండి ఆందోళనలు, నిరసనలు నిర్వహిస్తున్నారు. గురువారం ఆయా జిల్లా కేంద్రాల్లోని కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేశారు. ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ రాకపోవడంతో నిరవధిక సమ్మెకు దిగారు. సూర్యాపేట జిల్లాలో 327 మంది జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, 47 మంది అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు పనిచేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో 649 మంది జూనియర్ పంచాయితీ కార్యదర్శులు, 75 మంది అవుట్ సోర్సింగ్ కార్యదర్శులు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 305 మంది జూనియర్ పంచాయితీ కార ్యదర్శులు, 53 మంది అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు పనిచేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1456 మంది జూనియర్, అవుట్ సోర్సింగ్ కార్యదర్శులు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా కార్యదర్శులు సమె ్మను ప్రారంభించడంతో గ్రామాల్లో పనులు స్తంభిస్తున్నాయి. పారిశుద్య పనులతో పాటు ఇళ్ల పన్నుల వసూళ్లు, వివిధ రకాల సర్టిఫికెట్ల జారీ నిలిచిపోయింది. గ్రామాల్లో 50 రకాల విధులను నిర ్వహిస్తున్న కార్యదర్శులు సమ్మెకు దిగడంతో పనులు ముందుకు సాగడం కష్టతరంగా మారింది. ప్రభుత్వం స్పందించి స్పష్టమైన హామీ ఇవ్వకపోతే సమ్మె ఇదే విధంగా కొనసాగితే గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు తలెత్తనున్నాయి. ముందు జాగ్రత్తగా జిల్లా స్థాయి అధికారులు మండల పరిషత్ అధికారులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో పనులు స్తంభించకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో ఎంపిడివోలు, ఎంపీ వోలు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్య పనులు నీటి సరఫరా సక్రమంగా జరిగేలా అధికారులు ప్రయత్నిస్తున్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారించారు.

## రైతుల సమస్యల పరిష్కారం కోసమే వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాలు

రాజాపేట ప్రభాతవార్త:

రైతులకు వ్యవసాయ సంబంధిత సమస్యల పరిష్కారం కోసమే న్యాయ సలహాల కేంద్రాల ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, కోర్టు జడ్జి, రాజాపేట మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఛైర్మన్ సూర సుమలత తెలిపారు. శుక్రవారం రాజాపేటలోని రైతు వేదిక భవనంలో యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ఆమె ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి న్యాయవాది గొట్టిపాముల సాయికుమార్, వ్యవసాయ శాఖ ఏఈఓ నారాయణ, ఎస్ఐ జి.శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరిగౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటే లక్ష్మణ్, రాజాపేట రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దాచేపల్లి శ్రీనివాసులు, సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఆలేరు పారా లీగల్ వాలంటీర్ కే.మల్లేశం, కే.శ్రీశైలం, రాజాపేట పీఏఎస్ఎస్ వైస్ ఛైర్మన్ కాకల్ల ఉపేందర్, గ్రామ పెద్దలు పాల సొసైటీ ఛైర్మన్ గాండ్ల నర్సింగరావు, ఊట్కూరి అశోక్ గౌడ్, ఎర్రగోకుల జస్వంత్, రేగు సిద్ధులు, నమిల మహేందర్ గౌడ్, చిగుళ్ల లింగం, జంగారెడ్డి, మేకల రమేష్, జన్న సిద్ధులు, దిడ్డి సత్యనారాయణ, పిట్టల జయరాములు, నర్సింలు, కురారం గ్రామ సింగిల్ విండో డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి, ఆడెపు శ్రీశైలం, రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల అనుమానాలను నివృత్తి చేశారు. రైతుల సమస్యల విషయంలో వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని సంప్రదించాలని, వారి సూచనల మేరకు అనంతరం కోర్టును ఆశ్రయించాలని తెలిపారు. రాజా పేట వ్యవసాయ న్యాయ సలహా కేంద్రంలో ఇద్దరు వాలంటీర్లు శ్రీశైలం, మల్లేశం అనే వ్యక్తులు అందుబాటులో ఉంటారని జడ్జి తెలిపారు. లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు పెంట రమేష్ కూడా అందుబాటులో ఉంటారని జడ్జి సుమలత చెప్పారు. అనంతరం జడ్జి సుమలతను శాలువాతో సత్కరించి కార్యక్రమానికి విచ్చేసి ప్రారంభించిన సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. న్యాయ సలహా కేంద్రంలో రైతులతో జడ్జి మాట్లాడారు. ప్రసు_త పరిస్థితులలో వ్యవసాయ సంబంధిత న్యాయ పరమైన సమస్యలు అధికంగా తలె త్తుతున్నాయని, రైతులకు అందుబా టులో మండల కేంద్రంమైన రాజాపేటలో వ్యవ సాయన్యాయ సలహా కేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగాఉందని తెలిపారు.



## ఐకెపిలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### మాడ్గులపల్లి మండల కేంద్రంలో రైతుల ధర్నా

### చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం: జాయింట్ కలెక్టర్

మాడ్గులపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

మాడ్గులపల్లి మండల వ్యాప్తంగా ఐకెపి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని తీసుకొని వచ్చి 40రోజులు గడిచినా ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో వాతావరణం సహకరించక వర్షం వస్తుందనే భయంతో రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో లారీల సమస్యతో గత ఐదురోజుల నుంచి ఎగుమతులు నిలిపివేయడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్న విషయం తెలుసుకున్న ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ధాన్యం రాసులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పులకారణంగా ఎప్పుడు ఈదురు గాలులతో కూడిన వర్షం వస్తుందో తెలియక రైతులు 24గంటలు కల్లాల వద్ద ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మాడ్గులపల్లి మండల కేంద్రంలో సిపిఎం రైతు సంఘం ఆధ్వర్యంలో అద్దంకి నార్కెట్‌పల్లి రహదారిపై ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడుతున్న కనీసం ఇక్కడున్న సిబ్బంది కాంట వేయాలనే ఆలోచన చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చేసి మాట్లాడారు. లారీల కొరత కారణంగా ఎక్కడి ధాన్యం అక్కడే ఉన్నాయని రైతులు తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ ధర్నాస్థలికి చేరుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి దేవిరెడ్డి మల్లారెడ్డి, రొండి శ్రీను, పుల్లెంల శ్రీకర్ ఎర్ర కన్నయ్య రవి, మాధవరెడ్డి నర్సిరెడ్డి, నాగరాజు, నారాయణరెడ్డి, నాగయ్య, వెంకన్న, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ పాఠశాలలో పనులు త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మడలంలో రెండు పాఠశాలల చొప్పున మోడల్ పాఠశాలలుగా ఎంపిక చేసిన పాఠశాలల్లో చిన్న చిన్న పనులు వుంటే త్వరగా పూర్తి చేసి శాసన సభ్యులతో సంప్రదించి ప్రారంభించాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 32 పాఠశాలలు ప్రారంభం చేసినట్లు మిగతా 30 మోడల్ పాఠశాలల్లో కూడా పనులు పూర్తి చేసి ప్రారంభించాలని అన్నారు. అదే విధంగా మోడల్ పాఠశాలలు కాకుండా మొదటి విడత ఎంపిక చేసిన పాఠశాలల పనులు కూడా వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పున:ప్రారంభం కావటానికి ముందే పనులు పూర్తి చేసి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మండలాల వారిగా పెండింగ్ పనులపై సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. రూ. 30లక్షలు పై బడిన టెండర్ పిలవని పనులు తొందరగా టెండర్ ఖరారు చేసి పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తమకు కేటాయించిన మండలాలకు చెందిన ఎంపిడివోలు, ఎంఈఓలు, హెడ్‌మాస్టర్లు, స్కూల్ మేనేజ్‌మెంట్‌కమిటి ఛైర్మన్‌లు, సర్పంచ్‌లను సమన్వయం చేసుకొని పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన తెలిపారు. పనులు పూర్తయిన పాఠశాలలకు సదుపాయాలను కల్పించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కుష్బూగుప్తా, డిఈఓ బిక్షపతి, పంచాయితీరాజ్ ఈఈలు తిరుపతయ్య, మాధవి తదితరులు పాల్గొన్నారు

## ఓటు హక్కుపై అవగాహన కల్పించండి

(మొదటి పేజీ తరువాయి..)

ఓటరు జాబితా మార్పుల ప్రక్రియలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సహకరించాలని సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఎఆర్ఓలు రాజకీయ పార్టీల నుండి వచ్చే పిర్యాదులపై ప్రతివారం పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు.

# కుటుంబ సభ్యుల సహకారంతో మానసిక వ్యాధిని తగ్గించవచ్చు

*కోదాడ టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త*

జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ మానసిక అనారోగ్యం ఎవరికైనా రావచ్చన్నారు. ఆత్మహత్యాయత్నం, లేనిది ఉన్నట్లు భ్రమ పడడం, ఏకాగ్రత లోపం, స్వీయ నియంత్రణ లేకపోవడం, తనను తాను నిందించుకోవడం, తనలో తాను మాట్లాడుకోవడం వంటి లక్షణాలు ఉన్న వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ ద్వారా వారికి నయం చేయవచ్చన్నారు. మంచి చికిత్స, కుటుంబ సభ్యుల సహకారం, ప్రేమ ఆప్యాయతలతో మానసిక రోగులు ప్రశాంతమైన



జీవనాన్ని గడుపుతారన్నారు. ఒత్తిడి లేని జీవితం గడిపేందుకు కృషి చేయాలన్నారు. మానసిక రోగులను గుర్తించి వారికి మన వంతు సహకారం అందించి సంతోషంగా గడిపేందుకు ప్రతి ఒక్కరు చేయూతనందించాలన్నారు. మానసిక సమస్యలు ఉంటే ఉచిత టోల్‌ఫ్రీ నెంబర్ 14416కు ఫోన్ చేసి సూచనలు, సలహాలు ఉచితంగా పొంద వచ్చున్నారు. మానసిక వైద్యుడి సహాయం కోసం దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైదా ్యధికారిని సంప్రదించా లన్నారు. మానసిక వైద్యురాలు స్రవంతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మానసిక సమస్యలు ఉన్న వారికి మందులు పంపిణీ చేశారు. మానసిక సమస్యలు ఉన్న వారి వివరాలు గోప్యంగా ఉ ంచుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి సుమాంజలి, పిహెచ్ఎన్ కెజియా, హెచ్ఈవో సురేంద్ర, ఆరోగ్య కార్యకర్తలు రూపవతి, కళ్యాణి, కల్పన, ప్రమీల, రాధ, జయమ్మ, వీరలక్ష్మి, రజియా, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# స్వరాజ్య పాదయాత్రను విజయవంతం చేయాలి

*అనంతగిరి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త*

10 వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రను విజయవంతం చేయాలని దళిత్ శక్తి ప్రోగ్రాం రాష్ట్ర కమిటీ సభ్యులు, మండల కోఆర్డినేటర్ మేరిగ సైదాబాబు మహరాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్వరాజ్య పాదయాత్ర ముగింపు సభ గోడపత్రికలను ఆవిష్కరించి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత్ శక్తి ప్రోగ్రాం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల కిలోమీటర్ల పాదయాత్రను చేసు_్తన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. దేశంలో, రాష్ట్రంలో 90 శాతానికి పైగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల రాజ్యస్థాపన కోసం బహుజనులకు భారత రాజ్యాంగంపై అవగాహన పెంచుతూ సబ్బండ జాతులను సామాజికంగా, రాజకీయంగా చైతన్యపరుస్తూ బహుజన రాజ్యాధికారమే ధ్యేయంగా చేస్తున్న ఈ పాదయాత్రను ముగించుకుని ఈ నెల 30న హైద్రాబాద్ ఎల్బీనగర్ సరూర్‌నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సభకు ఎస్సీ, ఎస్టీ, బిసి, మానవతావాదులు, ప్రజాస్వామికవాదులు, అగ్రకులాల్లో ఉన్న పేద ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ నాయకులు కొత్తపల్లి శ్రీను, నకిరేకంటి సత్యానందం, కొత్తపల్లి ఉపేందర్, నకిరేకంటి కరుణాకర్, నకిరేకంటి ఉపేందర్, మాదాసు దీపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర మహాసభల పోస్టర్లు విడుదల

*నడిగూడెం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త*



తెలంగాణ రజక వృత్తిదారుల రాష్ట్ర మహాసభలు ఈ నెల 29, 30న జనగాంలో జరగనున్నందున విజయవంతం చేయాలని కోరుతూ ఆ సంఘం నాయకులు శుక్రవారం నడిగూడెంలో పోస్టర్లను విడుదల చేశారు. ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొరట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రజక వృత్తిదారులకు రూ. 10 లక్షల రుణం ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన రజకులకు పెన్షన్ ఇవ్వాలని కోరారు. భీమా సౌకర్యం కల్పించాలని, అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని, దోభీఘాట్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రెండెకరాల స్థలం కేటాయించాలన్నారు. రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కొరట్ల ప్రసాద్, తంగెళ్ల లింగయ్య, బ్రహ్మం, సత్యనారాయణ, వీరసా ్వమి తదితరులు పాల్గొన్నారు.

# షిర్డి సాయి మందిరానికి రూ. 25 వేలు విరాళం

*నడిగూడెం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త*

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను



దాతలు ముందుకు వచ్చి శుక్రవారం విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన బాణాల భిక్షం కుటుంబ సభ్యులు అయిన జడ్పీటీసీ, జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ స్థాయీ సంఘాల చైర్‌పర్సన్ బాణాల కవిత నాగరాజు రూ. 25 వేలు విరాళంగా అందజేసినట్లు ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా దాతలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మేడే ఘనంగా నిర్వహించాలి

*నడిగూడెం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త*



గ్రామాల్లో మేడేను ఘనంగా నిర్వహించాలని జెండాలను ఆవిష్కరించి ర్యాలీలు చేపట్టాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని కాగితరామచంద్రాపురం, నారాయణ పురం, సిరిపురం, బృందావనపురం గ్రామ ఐకెపి సెంటర్లలో కారి ్మకుల నుద్దేశించి మాట్లాడారు. కార్మికులంతా ఐక్యంగా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మేడే ప్రాధాన్యతను కార్మికులంతా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రాములు, వెంకటేశ్వర్లు, లింగయ్య, వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శుల శాంతియుత నిరవధిక సమ్మె

*అనంతగిరి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు శుక్రవారం శాంతియుత నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం తమను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు అక్షయ్‌తేజ, తేజ, స్వాతిశ్రీ, అజ్మత్‌అలీ, వెంకటేష్, త్రివేణి, రజిత, సునీత, శ్రీనివాస్, గోపి, శ్రీకాంత్, వెంకటేష్, సతీష్, గురులక్ష్మి, వీరప్రభాకర్ ఉన్నారు.

# ముస్లిం రిజర్వేషన్‌లను తొలగించే అధికారం అమిత్‌షాకు లేదు

*మునగాల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త*



ముస్లింల రిజర్వేషన్‌లను తొలగించే అధికారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు లేదని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో నిర్వహించిన మునగాల, కోదాడ మండలాల సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేవెళ్లలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో పాల్గొన్న అమిత్‌షా మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్‌లను తొలగిస్తామని మత విధ్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింల రిజర్వేషన్లు 12 శాతం పెంచేంత వరకు వెనుకబడిన ముస్లిం వర్గానికి మద్దతుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తామన్నారు. రిజర్వేషన్లు సామాజిక వెనుకబాటుతనం ప్రాతిపదికనే కల్పించారని మత ప్రాతిపదికన కాదని అమిత్‌షా తెలుసుకోవాలన్నారు. న్యాయస్థానం పరిశీలనలో ఉన్న రిజర్వేషన్ అంశంపై అమిత్‌షా వ్యాఖ్యలు చేయడం కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందనే విషయం కేంద్ర హోం మంత్రికి తెలియదా అని విమర్శించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు షేక్ రఫీ, కొల్లూరి ఈదయ్య, బాబు, కొమ్ముజడ రామారావు, గోపిరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, షేక్ ఖాజా, జమీల్, నన్నిభి, జైబున్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శుల సమ్మె

*నడిగూడెం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త*



జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కార్యదర్శులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు సిహెచ్. అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తూ జీవో జారీ చేయాలన్నారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. గ్రామాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్ క్రమబద్ధీకరణ విషయంలో నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు. ఎంపీడీవో ఎర్రయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రాంపల్లి సతీష్‌కుమార్, ఆర్. మల్లారెడ్డి, పి. ఉపేందర్, సిహెచ్. పృథ్వీ, శ్రీను, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కత్తి సరస్వతికి రాజనీతిశాస్త్రంలో డాక్టరేట్

*మునగాల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త*



ఉస్మానియా యూనివర్సిటీలో రాజనీతిశాస్త్ర విభాగంలో కత్తి సరస్వతికి డాక్టరేట్ పట్టా లభించింది. కత్తి సరస్వతి మండలంలోని విజయరాఘవపురం గ్రామానికి చెందినవారు. 2005లో రేపాల గ్రామవాసి అయిన డాక్టర్ సోమపంగు రమేష్‌ను వివాహం చేసుకుంది. రమేష్ ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న ఆమె 2013లో ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్‌డిలో జాయిన్ అయిన సరస్వతి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో స్వయం సహాయక బృందాల పనితీరు వల్ల మహిళల సాధికారత గురించి పరిశోధన ప్రొఫెసర్ నాయుడు అశోక్ ఆధ్వర్యంలో పరిశోధన చేశారు. ఇందుకు గాను కత్తి సరస ్వతి డాక్టరేట్ పట్టాను పొందారు.

## ఈ నెల 30 పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



ఈ నెల 30న పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో 1980-81 విద్యా సంవత్సరంలో ఐదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఐఎంఎ నీలగిరి ఉపాధ్యక్షులు, పూర్వ విద్యార్థిని డాక్టర్ అనితరాణి పేర్కొన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం జిల్లా కేంద్రంలోని ఐఎంఎ భవనం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థుల్లో 11 మంది మృతి చెందారని, వారి జ్ఞాపకార్థంగా శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 450 మంది రోగులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ఉన్న శిశుగృహాలోని చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. పూర్వ విద్యార్థి, చిన్ననాటి స్నేహితుడైన అనిల్ అకాల మరణం చెందడంతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నత ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు, అతని కూతురు ఇంటర్మీడియెట్ విద్యకు అవసరమయ్యే ఆర్థిక సహాయాన్ని ఈ నెల 30న పూర్వ విద్యార్థుల సహాయంతో అనిల్ భార్యకు చెక్కు రూపంలో అందజేస్తామని వివరించారు. సేవా దృక్పథంతోనే అతని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటున్నామని తెలిపారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

మునుగోడు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ అధ్యక్షులు కర్నాటి స్వామియాదవ్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేకల విజయభాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సర్వసభ్య సమావేశానికి సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. సర్వసభ్య సమావేశంలో గత మూడు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల స్థితిగతులు, భవిష్యత్‌లో చేపట్టబోయే పనుల గురించి చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## పంచాయితీ కార్యదర్శుల శాంతియుత నిరవధిక సమ్మె

నిడమనూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త




మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు శుక్రవారం శాంతియుత నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం తమను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు కోటేష్, సుజాత, సత్యనారాయణ, రాణి, శోభ, జానయ్య, కిషన్, శంకర్, వెంకటేష్, మోనిక, పవిత్ర పాల్గొన్నారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మెకు పలువురు నాయకులు సంఘీభావం తెలిపారు.

## పంచాయితీ కార్యదర్శుల సమ్మె

పాలకవీడు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులు శుక్రవారం శాంతియుత నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా పలువురు పంచాయితీ కార్యదర్శులు మాట్లాడుతూ టిపిఎస్ఎఫ్ ఆదేశానుసారం జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సమ్మె చేపట్టినట్లు తెలిపారు. పంచాయితీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం తమను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ వారసత్వాన్ని కొనసాగిస్తాం

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



దేశంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల జీవితాల్లో అఖండ జ్యోతులు నింపిన మహనీయులు పూలే, అంబేద్కర్ అని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మాజీ ఐఎఎస్, అంబేద్కర్ వాది జెబి రాజు కొనియాడారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్‌బిఆర్ గార్డెన్‌లో పూలే, అంబేద్కర్ జాతరను కెవిపిఎస్, సామాజిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పూలే, అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా బడుగు బలహీనవర్గాలకు రాజ్యాంగ ఫలాలకు దూరం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ మధ్య కాలంలో సీఎం కేసీ ఆర్ ఏనాడు అనని విధంగా ఏడుసార్లు జైభీమ్ అన్నాడని తెలిపారు. జై భీమ్‌తో సర్ధిపుచ్చుకుంటే సరిపోదని పూలే, అంబేద్కర్ చరిత్ర తెలుసు కోకపోతే మనం భారతీయులమే కాదన్నారు. ఇది వ్యక్తుల చరిత్ర కాదని దేశ ఉద్యమ చరిత్ర అన్నారు. సామాజిక విప్లవకారుడు పూలే అని, అందుకే అంబేద్కర్ పూలేను నాకు గురువు అని పేర్కొన్నాడన్నారు. భారతదేశం గర్వపడే మహనీయుడు ఎవరైనా ఉన్నారంటే అది అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ దేశంలో సర్వజనులకు హక్కులను ప్రసాదిం చాడని, అందుకే అంబేద్కర్ సార్వజనీనుడు అన్నారు. హక్కులు ఇవ్వని మనుధర్మశాస్త్రాన్ని అమలు చేసే కుట్రలు జరుగుతున్నాయన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయసాధన కోసం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముందుకు పోతున్నారన్నారు. విద్యతోనే మార్పు సాధ్యమని భావించి గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి ఆరు లక్షల మందికి కెసిఆర్ విద్యను అందిస్తున్నా రన్నారు. అంబేద్కర్ ఆలో చనలతోనే మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నారు. మోదీ రాజ్యాంగాన్ని నాశనం చేయడానికి కుట్రలు చేస్తున్నారన్నారు. దళితులు సమాన స్థాయికి ఎదగాలంటే దళిత బహు జనులంతా తమ పిల్లలను ఉన్నత విద్య వరకు చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, రిటైర్డ్ ఐఎస్ చొల్లేటి ప్రభాకర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, గంజి మురళీధర్, కొండ వెంకన్న, శెట్టి శంకరయ్య, మురారి మోహన్, చెరుకు పెద్దులు, కుర్రా శంకర్‌నాయక్, అంబటి నాగయ్య, పాలడుగు నాగార్జున, స్కైబాబు, అనిత, దున్నా యాదగిరి, చక్రహరి రామరాజు, శ్రవణ్‌కుమార్, భిక్షపతి, పందుల సైదులు, బకరం శ్రీనివాస్‌మాదిగ, ఆదిమళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి: బోయ లింగస్వామి

మునుగోడు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



నిబంధనలకు విరుద్ధంగా ఫార్మా కంపెనీ యాజమాన్యం ఇష్టానుసారంగా మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో నిర్మిస్తున్నటువంటి సన్‌లైట్ యాక్టివ్ డ్రగ్ అండ్ ఫార్మా కంపెనీ తీసుకున్న అనుమతులకు లోబడి కాకుండా నిబంధనలు అతిక్రమించి భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇట్టి అక్రమాలను సమాచార హక్కు సాధన సమితి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బోయ లింగస్వామి గత 65 రోజులుగా వివరాలను సేకరించి అందులో ఉన్న తప్పులను బయటకు తీయడం జరుగుతుంది. ఆ కంపెనీ యాజమాన్యం నిర్మాణం చేసే వారు చేసే తప్పులు కంపెనీ నిర్మాణం అవుతున్న దశలోనే ఆ కంపెనీని 40 ఫీట్ల రోడ్డు ఉండాలని డిటిసిపి వాళ్ల అనుమతించడం జరిగింది. అలాగే గ్రామపంచాయితీ ఎన్‌ఓసి తీసుకుని నిర్మాణం ప్రారంభించాలి. గ్రామపంచాయితీ నుండి ఎన్‌వోసి లేదని, అదే విధంగా ఆ కంపెనీ నిర్మాణంలో బోరు వేయకూడదు. నిర్మాణం జరుగుతున్న భూమిలో బోరు వేయడం జరిగిందని అందులో మోటార్ కూడా దింపి బోర్ వాటర్‌ను వాడుకుంటున్నారు. ఇన్ని తప్పులు చేస్తున్న సదరు కంపెనీ ఫార్మా వస్తువులను తయారు చేసే క్రమంలో ఇంకా పెద్ద పెద్ద తప్పులు చేయదని గ్యారంటీ ఏముందని ఆయన ప్రశ్నించారు. ఇట్టి తప్పులను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులు అట్టి ఫార్మా కంపెనీ అనుమతులను వెంటనే రద్దు చేయాలని సమాచార హక్కు సాధన సమితి నియోజకవర్గ అధ్యక్షుడు బోయ లింగస్వామి ఉన్నతాధికారులను కోరారు.

## పశు వైద్యుల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పశు పెంపకందారులు

మర్రిగూడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



మండలంలో పశు వైద్యశాలల పరిస్థితి దయనీయంగా మారింది. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మర్రిగూడ మండలంలోని రెండు పశు వైద్యశాలలల్లో డాక్టర్ల కొరత ఏర్పడింది. గత మూడు సంవత్సరాలకు పైగా పశువైద్యుల నియామకం జరగకపోవడంతో రైతులు, పశుపోషణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో శివన్నగూడ, మర్రిగూడ గ్రామాల్లో రెండు పశు వైద్యశాలలు ఉండగా కొండూరు గ్రామంలో పశు వైద్య ఉప కేంద్రం కలదు. మండలంలో 4283 పశువులు, 3082 గేదెలు, 21006 గొర్రెలు, 12497 మేకలు ఉన్నాయి. రెండు పశు వైద్య కేంద్రాల్లో సైతం డాక్టర్లు లేకపోవడం శోచనీయం. అత్యవసర సమయాల్లో అనారోగ్యం ఉన్నప్పుడు మండల కేంద్రంలో ఒక వైద్య సహాయకులు, ఒక అటెండర్ మాత్రమే అందుబాటులో ఉంటున్నారు. తీవ్రమైన జబ్బులు ఏర్పడిన సమయాల్లో ప్రభుత్వ వైద్యులు లేకపోవడంతో తమ పశు సంపదకు వైద్యం అందడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. తక్షణం స్పందించి పశు వైద్యులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులను పలువురు పశు పెంపకందారులు కోరుతున్నారు. మర్రిగూడ మండలానికి సమీపంలో ఉన్న నాంపల్లి మండలంలో సైతం పశు వైద్యులు లేకపోవడం గమనార్హం.

## ప్రాణాలతో చెలగామాటమాడుతున్న కంకర ట్రిప్పర్ యజమానులు

మర్రిగూడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

కంకర టిప్పర్ల యజమానులు ఓవర్ లోడ్, అమితవేగంతో రోడ్డు మీద ప్రయాణీకుల ప్రాణాలో చెలగాటమాడుతున్నారు. గత రెండు నెలలుగా మాల్ - మర్రిగూడ మీదుగా గుర్రంపోడు, నాంపల్లికి కంకర లోడుతో ప్రయాణిస్తున్న టిప్పర్లు అమిత వేగంతో ప్రజలను మూలమలుపుల వద్ద రపజలను భయాందోళనకు గురి చేస్తున్నారు. మూలమలుపుల వద్ద కంకర ఒలికిపోవడంతో వందలాది ద్విచక్రవాహనాలు అదుపు తప్పి కిందపడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. గత నెల రోజుల క్రితం పూరేనా గుట్ట మూలమలుపు వద్ద ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలు కూడా టిప్పర్ యజమానులకు తెలిసిందే. ఇప్పటికే పలుమార్లు మాల్‌లో కంకర మిల్లు యజమానులకు ఫిర్యాధు చేసినప్పటికీ నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారని మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రజలు వాపోతున్నారు. తక్షణం కంకర ఓవర్ లోడ్, అమితవేగంతో ఉన్న టిప్పర్లను నిలిపివేసి ప్రాణాపాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను మండల ప్రజలు కోరుతున్నారు.



## దివీస్ పరిశ్రమకు సేఫ్టీ అవార్డు-2022 'సురక్షా పురస్కార్' అవార్డు

చౌటుప్పల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని లింగోజి గూడెంలోని దివీస్ ల్యాబొరేటరీస్ యాజమాన్యంకు 3వ లెవల్ ఎన్ఎస్సిఐ సేఫ్టీ అవార్డు-2022 'సురక్షా పురస్కార్' అవార్డును దివీస్ పరిశ్రమ ఎంపికైంది. ఈ మేరకు హైద్రాబాద్లోని రవీంద్ర భారతిలో గురువారం నిర్వహించిన ప్రపంచ సేఫ్టీ, హెల్త్ వర్క్లో దివీస్ యాజమాన్యంకు రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా దివీస్ ఇహెచ్ఎస్ జిఎం బాల కిషోర్ అందుకున్నాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేఫ్టీ, హెల్త్ విభాగాల అధిపతులు, పరిశ్రమ అధికారులు తదితరులున్నారు.

## హలో బహుజన ఛలో హైద్రాబాద్ను జయప్రదం చేయండి : అందోజు

చౌటుప్పల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీసిల ఐక్యతను చాటుకుని చట్ట సభల్లో బీసిల ప్రాతినిధ్యంను పెంచుకుందామని బిఎస్పి నియోజకవర్గ ఇంచార్జీ అందోజు శంకరాచారి అన్నారు. మే 7న సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించే హలో బహుజన ఛలో హైద్రాబాద్ కార్యక్రమ వాల్ పోస్టర్లను శుక్రవారం ఆయన చౌటుప్పల్లో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసిలను మోసం చేశాయన్నారు. ఒక్క బిఎస్పి మాత్రమే బహుజనులకు టికెట్ కేటాయించిందన్నారు. రానున్న రోజుల్లో బీసిల ప్రాతినిధ్యంను పెంచుకునేందుకు ఐక్యంగా ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి మరో ఇంచార్జీ ఏర్పుల అర్జున్, మండల అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్, నాయకులు మస్కు నర్సింహా, సుక్క లింగస్వామి, పల్లె లింగస్వామి, కత్తుల నర్సింహా, మాడ రమేష్, మోతూరి ప్రసాద్, కత్తుల పరమేష్, దోనూరి కృష్ణారెడ్డి తదితరులున్నారు.

## పర్వతారోహులకు కలెక్టర్ అభినందన

బీబీనగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



బీబీనగర్ మండలంలోని సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా కళాశాల నుంచి ఎవరెస్ట్ బేస్ క్యాంప్కి ఐదుగురు విద్యార్థులు ఎంపిక చేయబడ్డారు. మే 3వ తేదిన నేపాల్లోని ఖాట్మాండులో వీరికి పర్వతారోహణలో శిక్షణ ఉంటుంది. ఈ శిబకు ఎంపికై దాసరి సుష్మ, హేమలత, బ్యాగరి మానస, శిరీష, ముక్కెర సాయివర్షితలను శుక్రవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్రలు అభినందించారు. కాగా ఇదే పాఠశాలకు చెందిన ఇద్దరు పూర్వ విద్యార్థులు గతంలో స్కాట్లాండ్ వెళ్లి వచ్చారని ప్రిన్సిపల్ కళాశాల ప్రిన్సిపల్ డా॥రామన పాండురంగ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సైనిక విభాగం డైరెక్టర్ కెప్టెన్ రాఖీ చౌహాన్, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పావని, డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ శ్రీరాం శ్రీనివాస్, డా॥సరోజలు పాల్గొన్నారు.

## న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

చౌటుప్పల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

2019 తర్వాత నమోదు కాబడిన న్యాయ వాదులకు వెంటనే హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో హైద్రాబాద్ పేరా ముద్రించిన గోడ పత్రికలను శు క్రవారం ఐలు జిలాల నాయకులు మామిడి వెంకట్రెడ్డి చౌటుప్పల్ కోర్టు ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 29న ఇందిరా పార్కు వద్ద చేపటిటన కార్యక్రమానకిఇ తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడక మోహన్, ఊడుగు శ్రీనివాస్గౌడ్, రాపోలు వేణు, మహిపాల్రెడ్డి, స్వాతి, మక్తల్ నరాఇ్సంహ, గాలి వాసుదేవ్, జి.శ్రీశైలం, జంగయ్య, ఎండి.ఖయ్యూం పాషా, రాఘవేందర్ తదితరులున్నారు.



## చౌటుప్పల్లో రేవంత్రెడ్డికి ఘన స్వాగతం

చౌటుప్పల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



నల్లగొండలో శుక్రవారం నిర్వహించిన నిరుద్యోగ నిరసన ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్తున్న టి.పిసిసి అధ్యక్షులు ఎ.రేవంత్రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ చల్లమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు చౌటుప్పల్లో ఘన స్వాగతం పలికాయి. ఈ సందర్బంగా భారీ క్రేన్ సహాయంతో గజమాల వేసి సత్కరించాయి. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, నారాయణపురం మండల అధ్యక్షులు ఏపూరి సతీష్తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీపై అవగాహన సదస్సు

బీబీనగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి యర్కల సుధాకర్గౌడ్ అన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంపై శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపకం దారుల సంక్షేమానికి జీవాల పంపిణీ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్రెడ్డి, ఎంపిటిసిలు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గొల్ల కురుమ సంఘం మండల అధ్యక్షులు సోమ రమేష్, పశువైద్య అధికారులు, లబ్దిదారులు తదితరులున్నారు.

## ట్రై సైకిల్స్ పంపిణీ

బీబీనగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో అభిశ్రీ ఫౌండేషన్ సహకారంతో టివిహెచ్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు ఆధ్వర్యంలో కొండమడుగు గ్రామంలో దివ్యాంగులకు వీల్ చైర్స్ సమకూర్చి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కడెం లతా రాజేష్బాబు, వైస్ ఎంపిపి వాకిటి గణేష్రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అలివేలు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్గౌడ్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు పెంటబోయిన ఎట్టయ్య, మత్స శాఖ సొసైటీ చైర్మన్ బోనగిరి బాలరాజు, యువజన సంఘాల నాయకులు గాండ్ల రవి, కొండోజు శ్రీకాంత్చారి, పెంటబోయిన నర్సింహా, మద్దూరి నవీన్, కడెం బాల మల్లేశం తదితరులున్నారు.

## పిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ఫిల్టర్ అందజేత

బీబీనగర్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



బీబీనగర్ మండల తహశీల్దార్ కార్యాలయానికి పలు పనులు, సమస్యలపై నిత్యం వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చడం కోసం పిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పివి.శ్యామ్సుందర్రావు సహకారంతో సమకూర్చిన కూల్ వాటర్ ఫిల్టర్ను శుక్రవారం తహశీల్దార్ అశోక్రెడ్డికి అందజేశారు. ఈ సందర్బంగా తహశీల్దార్ అశోక్రెడ్డి మాట్లాడుతూ ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేసవి తాపానికి ప్రజల దాహార్తిని తీర్చడం కోసం వాటర్ ఫిల్టర్ను అందజేయడం అభినందనీయమని, అందించిన పివి.శ్యామ్సుందర్రావుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పొట్ట నవీన్కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వెంపటి సుదర్శన్, గణేష్, వంగూరి పరంకుశం, దేవరుప్పల పృధ్వీరాజ్, పెంచికల సాయిప్రసాద్, గోరుకంటి శివకుమార్, ఆకుల సాయికుమార్, ఇటుకాపల్లి నరేష్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే కూసుకుంట్ల సొంత నిధులతో సిసి కెమరాల అందజేత

సంస్థాన్నారాయణపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



సంస్థాన్నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్రెడ్డి సొంత ఖర్చులతో సుమారు రూ.5 లక్షల విలువచేసే సిసి కెమరాలను సమకూర్చగా, శుక్రవారం జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్ సర్పంచు కట్టెల భిక్షపతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొలను ప్రతాప్, నలపరాజు రమేష్, వీరమల్ల జంగయ్య, నలపరాజు స్వామి, వెంకటయ్య, భిక్షపతి తదితరులున్నారు.

## మేడేను విజయవంతం చేయాలి

అనంతగిరి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మేడే వేడుకలను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామశాఖలలో మేడే విజయవంతానికి ఏర్పాట్లు చేయాలన్నారు. కార్మికులంతా ఐక్యంగా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మేడే ప్రాధాన్యతను కార్మికులంతా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జుట్టుకొండ వీరయ్య, సాదె కోటేశ్వరరావు, గోపతి భిక్షమయ్య, షేక్ కబీర్దాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ అకాడమీ పరిశీలన

కోదాడ రూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



ఖేలో ఇండియా పథకం ద్వారా పట్టణ పరిధిలోని కెఆర్‌ఆర్ కళాశాల క్రీడా మైదానంలో మంజూరు అయిన కబడ్డీ అకాడమీని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కబడ్డీ కోచ్ శ్రీనివాసరావు, జిల్లా క్రీడల అధికారి వెంకటరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణంలో గల కబడ్డీ అకాడమీ త్వరలో అన్ని హంగులతో ప్రారంభమవుతుందన్నారు. కబడ్డీ ప్రాక్టీస్, క్రీడా మైదానం, వనరులు, క్రీడాకారులను పరిశీలన చేశామన్నారు. ఇంత మంచిగా క్రీడాకారులను తీర్చిదిద్దుతున్న నామా నరసింహారావును అభినందించారు. కోదాడ ప్రాంతంలోని క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కోదాడ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి జాతీయ స్థాయిలో ఆడే విధంగా విద్యార్థులు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ క్రీడాకారులు, కోచ్ నామా నరసింహారావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎం. నాగు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిరసన సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

కోదాడ రూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా కేంద్రంలోని మహాత్మ గాంధీ యూనివర్సిటీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన నిరసన సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి నిరుద్యోగులు, యువకులు పెద్ద ఎత్తున కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండకు తరలివెల్లారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత చదువుకున్న విద్యార్థులు ఉద్యోగాలు లేక ఉపాధి లేక నిరాశకు గురవుతున్నారని, రాబోయే ఎన్నికల్లో రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిల నాయకత్వంలో తెలంగాణలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన అన్ని సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జలంధర్, సాయి, బాలాజీ, కిరణ్, నారాయణ, షఫీ, ఉపేందర్, నాగేశ్వరరావు, గోపి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె విజయవంతంగా కొనసాగుంది.



శుక్రవారం సమ్మె శిబిరంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బోయిన వెంకటేశం, మండల అధ్యక్షులు అమరేందర్, ప్రతినిధులు మమత, సుభాష్, కె.నరేష్, పాండు, జ్యోతిర్మయి, శ్రీనివాస్, గంగారం, శ్రీశైలం, కార్యదర్శులు జి.సువర్ణ, ఎస్.సంతోష, విజయ్, చంద్రశేఖర్‌రెడ్డి, ఊశయ్య, శ్రీనివాస్, దశరథ, మహబూబ్ తదితరులున్నారు.

## పంచాయితీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని నిరవధిక సమ్మె

చిట్యాల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త




జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా నియామకమై నాలుగేళ్లు పూర్తయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేయకపోవడానికి నిరసనగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు శుక్రవారం నుండి స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మె శిబిరంలో పంచాయితీ కార్యదర్శులు పాల్గొని మాట్లాడారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేసి నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలను ఆదుకోవాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మేడే విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త



పట్టణంలోని టౌన్‌హాల్ ఆవరణలో తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్‌కమిటి సమావేశం బందెల రాములు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఇందిరాల రామకృష్ణ మాట్లాడుతూ మేడే ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని, కార్మికుల హక్కులకు భంగకల్పిస్తూ 4 కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకు వచ్చిందని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక విధానాలకు నిరసనగా ఈ మేడేలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి మామిడి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు జెట్టి రాజేష్, రమావత్ భాస్కర్, ఆశా కార్యకర్తల సంఘం డివిజన్ అధ్యక్షులు బీమపంగు ప్రమీల, చింతకాయల సీతమ్మ, జానకి, లక్ష్మి, సీతమ్మ, హేమలత, సబిత,మాలతి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ధాన్యాన్ని తరలించాలి

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త

రైతులనుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన సంబంధిత మిల్లులకు తరలించాలని మండల ప్రత్యేక అధికారి జ్యోతివద్మ ఆదేశించారు. శుక్రవారం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం



కొనుగోలు కే ంద్రాన్ని తహసిల్దార్ సరితతో కలిసి ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కాంటా వేయించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం అమ్మకాలలో ఏమైనా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారా అని పలువురు రైతులను ప్రశ్నించి వివరాలు రాబట్టారు. వీరి వెంట ఆర్ఐ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

## సర్పంచ్ ధనలక్ష్మికి అవార్డు

దేవరకొండ,28,ఎప్రిల్ ప్రభాతవార్త:



శ్రీరామానుజ సహస్రాబ్ది వేడుకలలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్‌లోని రామానుజ ఆశ్రమంలో దేవరకొండ మండలం తాటికోల్ సర్పంచ్ జూలూరి ధనలక్ష్మి శుక్రవారం మహిళా ఎక్సెలెన్సీ అవార్డును చినజియర్ స్వామి చేతులమీదుగా అందుకున్నారు. యువ మహిళా సర్పంచ్‌గా ఆమె గ్రామంలో చేపడుతున్న సేవాకార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డును అందజేసినట్లు తెలిపారు. ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకమైన ఈ అవార్డు జిన జీయరుస్వామి చేతులమీదుగా అందుకోవడం ఆనందంగా ఉందని ,అందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సేవాకార్యక్రమాలు తనకు ఎంతో ఇష్టం అని , అందుకే ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు , ముందుముందు మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.

## జూనియర్ పంచాయితి కార్యదర్శుల నిరవధిక సమ్మె

దేవరకొండ,28,ఎప్రిల్ ప్రభాతవార్త:



జూనియర్ పంచాయితి కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని జూనియర్ పంచాయతి కార్యదర్శులు శుక్రవారం దేవరకొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తాము చేసిన నాలుగు సంవత్సరాల ప్రొబెషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరగణించాలని అన్నారు. పంచాయితి కార్యదర్శులను రెగ్యులర్ చేయకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన చేశారు.గ్రామాలు అభివృద్ధి చెందడంలో ప్రధాన పాత్ర పోషించిన తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయితిల కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

దేవరకొండ,28,ఎప్రిల్ ప్రభాతవార్త:



దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ గ్రంథాలయానికి శుక్రవారం పట్టణానికి చెందిన బహుజన సమాజికవేత్త, మేధావి, ఉపాధ్యాయులు పంది శ్రీరాములు దంపతులు 100పుస్తకాలను గ్రంథాలయ చైర్మన్ పొట్ట చెన్నయ్య ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకం ఆత్మీయ నేస్తం అని, ఒక సమాన్యుడిని మేధవిని చేయగల సామర్థ్యం పుస్తకానికి ఉందని అన్నారు. గ్రంథాలయ చైర్మన్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు పుస్తక పఠనంతో గొప్ప మేధావులు అయ్యారన్నారు.నిరుద్యోగులకు ఉపయోగపడే పుస్తకాలను అందజేసిన శ్రీరాములు దంపతులను ఆయన అభినందించారు.

## రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికిన బిల్యానాయక్

దేవరకొండ,28,ఎప్రిల్ ప్రభాతవార్త:



నల్లగొండలో జరిగిన నిరుద్యోగ నిరసన ర్యాలికి విచ్చేసిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి టిపిసిసి సభ్యులు, దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్ శుక్రవారం కార్యకర్తలతో కలిసి నల్లగొండలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ర్యాలిలో పాల్గొన్నారు.

## రాజాపేట సంత వసూలు లీజు టెండర్ దాఖలు

రాజాపేట (ప్రభాతవార్త):

మండల కేంద్రంలో ప్రతి గురువారం జరిగే కూరగాయల సంత వసూలు లీజు సీల్ టెండర్, బహిరంగ వేలం శుక్రవారం నిర్వహించారు. మొదటగా గ్రామపంచాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్‌రెడ్డి టెండర్ దాఖలు చేసే వారి నుండి రూ.10వేలు డిపాజిట్ వసూలు చేశారు. అనంతరం మహాత్మ



గాంధీ కూడలి వద్ద టెండర్ బాక్స్‌ను ఏర్పాటు చేశారు. గంట సమయం ఇవ్వగా టెండర్ బాక్స్‌ను సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, ఉపసర్పంచ్ బెజుగం రాజేశ్వర్ గుప్త గ్రామస్తుల సమక్షంలో ఓపెన్ చేశారు. ఒకే ఒక టెండర్ కోయ ఉపేందర్ పేరున దాఖలు అయినట్లు 11 నెలలపాటు లీజుకుగాను రూ.70వేలు కొటేషన్ వేసినట్లు కార్యదర్శి రేకులపల్లి భాస్కర్‌రెడ్డి గ్రామస్తుల సమక్షంలో దాఖలు పత్రాన్ని చూపించారు. ఈ వివరాలను జిల్లా పంచాయతీ అధికారికి పంపనున్నట్లు డిపిఒ ఆదేశాల మేరకు నిర్ణయాలు తీసుకొనున్నట్లు కార్యదర్శి తెలిపారు. అంతకుముందు వారం రోజుల వేలంపాట ప్రకటన సోషల్ మీడియాలో, ఇతర ముఖ్యమైన కూడళ్లలో డప్పు చాటింపు ద్వారా విస్తృత ప్రచారాన్ని కార్యదర్శి నిర్వహించారు. కొత్తగా వెలువడిన ఉత్తర్వుల ప్రకారం రోడ్డు టాక్స్ చెల్లించే వాహనాలకు మినహాయింపు ఉత్తర్వులు రావడంతో గత సంవత్సరం కంటే దాదాపు సగం వరకు తగ్గిస్తూ టెండర్ కొటేషన్ వేస్తూ వ్యాపారస్తులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎర్ర గోకుల జస్వంత్, సట్టు తిరుమలేశ, నర్సటి కనకయ్య, ఊట్కూరు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత బస్ పాసుల దరఖాస్తుల స్వీకరణ

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండల కేంద్రం గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం బీర్ల ఫౌండేషన్ చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో దివ్యాంగులకు జిల్లా,



సిటీ ఉచిత బస్ పాసులు పంపిణీ దరఖాస్తుల స్వీకరణ చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బీర్ల ఐలయ్య సేవలు అన్ని వర్గాలకు పార్టీలకు అతీతంగా ప్రజలకు అందుతున్నాయని, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ, శ్రీశైలం, కుర్రారం సింగిల్ విండో డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి, నాయకులు రామ్ జి నాయక్, నరసింహ నాయక్, రవి నాయక్, మేడిశెట్టి సురేష్, పి.వెంకటేష్, నవీన్‌కుమార్, ఏ.వెంకటేష్, సదానందం, రాంగళ్ల అమరేందర్, ఆర్టీసీ అధికారులు సిటీ అధికారి రవీందర్, డిస్టిక్ అధికారి వెంకటేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

అడ్డగూడూరు (ప్రభాతవార్త):

లక్ష్మీదేవి కాల్వ గ్రామంలో ఎట్టకేలకు శుక్రవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు



ప్రారంభించారు. ఇటీవల రాజకీయ పరిణామాల దృష్ట్యా వివాదాస్పదమై ధాన్యం కొనుగోలు కేంద్రం స్థలం వివాదం గ్రామ గౌడ కులస్తులు చుట్టుపక్కల దేవాలయా స్థలాలు గానే పరిగణించాలని కోర్టు సూచించినట్లు కోర్టును ఆశ్రయించినవారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, ఉపసర్పంచ్ గన్నెబోయిన గంగరాజు, ఎంపీటీసీ చిగుళ్ల ఉపేంద్ర రమేష్, వార్డు సభ్యులు నీలగిరి నాగమణి శ్రీనివాస్, చెరుకు మధు, మారోజు మల్లయ్య, కంచనపల్లి గీతారాణి శ్రీనివాసచారి, మాజీ సర్పంచ్ వల్లంబట్ల రవీంద్రరావు, చిగుళ్ల వీరయ్య, కొలుగూరి రాములు, మాజీ ఎంపీటీసీ బొమ్మగాణి అంజమ్మ లక్ష్మయ్య, సీఈఓ వెంకటేశ్వర్లు, రైతులు హమాలీ, పీఏసీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపురంలో రెండవ విడత గొర్రెల పెంపకం దారులకు అవగాహన సదస్సు

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండలం రఘునాథపురం రైతు వేదిక భవనంలో శుక్రవారం రెండవ విడత గొర్రెల పెంపకం దారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చల్లూరు, బసంతాపురం, కాల్వపల్లి, దూదివెంకటాపురం, రఘునాథపురం, సోమారం గ్రామాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.



బీమా, వాటాదనం, లబ్ధిదారులు చనిపోతే చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఇతర అంశాలను చర్చించి వివరించారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్‌కుమార్, కల్వపల్లి సర్పంచ్ ఇంజ నరసయ్య, ప్రత్యేక అధికారి జైపాల్ రెడ్డి, మండల పశు వైద్యాధికారి చంద్రారెడ్డి, రఘునాథపురం అధికారి భాస్కర్, రైతులు, సంఘాల చైర్మన్లు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

గుర్రంపోడ్, ఏప్రిల్ 28, (ప్రభాతవార్త):

జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా నాలుగేండ్ల కాలాన్ని పూర్తి చేసుకున్న మమ్మల్ని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని శుక్రవారం నుండి రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మేము సమ్మెకు వెళ్లడం జరుగుతున్నది. ఇందులో భాగంగా శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శాంతియుత నిరవధిక సమ్మెను ప్రారంభించారు. మా ప్రధాన డిమాండ్లు జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు రెగ్యులర్ చేయాలి. నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్‌ను సర్వీస్ కాలంగా పరిగణించాలి. ఓపిఎస్‌లను జెపిఎస్‌లుగా కన్వర్ట్ చేయాలి. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పంచాయితీ కార్యదర్శులకు కుటుంబాలను ఆదుకోవాలని వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలి.

## నల్లవెల్లిలో వడ్డెర సంఘ భవనానికి నిధుల ప్రొసీడింగ్ కాపీ మంజూరు

యాచారం, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో నిర్మించతలపెట్టిన వడ్డెర సంఘ భవన నిర్మాణానికి రూ. 10 లక్షల నిధుల ప్రొసీడింగ్ కాపీని శుక్రవారం



ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మంజూరు చేశారు. ఈ సందర్భంగా ప్రొసీడింగ్ కాపీని గ్రామానికి చెందిన సంఘ నాయకులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వడ్డెర సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్నాటి రమేష్‌గౌడ్, ఒరుగంటి యాదయ్యగౌడ్, గండికోట యాదయ్య, పాలకుర్ల లక్ష్మీపతిగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కాసాని రవిగౌడ్, జంగయ్య, వెంకటేష్, పాండు, శ్రీను, జంగయ్య, సుధాకర్, నర్సింహ, మహేష్, సురేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నిరవధిక సమ్మె

యాచారం, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త

జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కార్యదర్శులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి నాలుగేళ్ల



ప్రొబేషన్ సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని, అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను జూనియర్ పంచాయితీలుగా గుర్తిస్తూ జీవో జారీ చేయాలన్నారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. గ్రామాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్ క్రమబద్ధీకరణ విషయంలో నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు అనిల్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వేణు, మమత, దీపిక, లత, స్వప్న, లావణ్య, అశోక్, లాలీతా, నవ్యత, రుచిక, సాయి పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామ బిఆర్ఎస్ నూతన యూత్ కమిటీ ఎన్నిక

యాచారం, ఏప్రిల్ 28 (ప్రభాతవార్త

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ భారతీయ రాష్ట్ర సమితి నూతన యూత్ కమిటీని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు మంచికంటి ప్రశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు ఎంపిటిసి సుమతమ్మ లోహిత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామశాఖ నూతన యూత్ కమిటీ అధ్యక్షుడిగా సోమరాజు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ మోసిన్, ఉపాధ్యక్షులుగా పాలోజు శివ, కోశాధికారిగా నాగిళ్ల భాస్కర్, ప్రచార కార్యదర్శి సోమరాజు శివ, సంయుక్త కార్యదర్శులుగా ఎండి మొహమ్మద్, పోలే కొండలులను ఎన్నుకున్నట్లు తెలిపారు. మే 9వ తేదీన జరిగే యువ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరి శివకుమార్, కాజు మొహమ్మద్, బెల్లంపల్లి వెంకటేష్, సంపత్, సాయి, సిహెచ్.శివ, గ్రామశాఖ అధ్యక్షులు యాదగిరి, చందర్, రఫీక్, రమేష్, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాజాపేట టెంట్ హౌస్ యజమానుల సమావేశం

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండల టెంట్ హౌస్ యజమానుల సమావేశం రాజాపేటలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పిష్కె రమేష్, గౌరవ అధ్యక్షులుగా కటకం నాగభూషణం, ఉపాధ్యక్షులుగా అబ్బుల్లా అబిద్, కోశాధికారిగా బత్తిని సుధాకర్, పుసునాల సాయి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బొద్దుల స్వామి, సహాయ కార్యదర్శులుగా కటకం నర్సింలు, బల్లరాజు, పన్నీరు భాను, వల్లపు వెంకటేశం, దొంకెన సంపత్, సభ్యులుగా గుమ్ముల ప్రభాకర్, వంశీరాజు, చక్రపాణి, అరవిందలను ఎన్నుకున్నట్లు తెలిపారు. పదవులకు న్యాయం చేసి టెంట్ హౌస్ యజమానుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయనున్నట్లు అధ్యక్షుడు పిష్కె రమేష్ తదితరులు తెలిపారు.



# ముందస్తు టీకాతో పలురకాల వ్యాధులు దూరం

**30వరకు ప్రపంచ**

**ఇమ్యూనైజేషన్ వారోత్సవాలు**

ప్రభాతవార్త-నల్లగొండ

రైటప్: (నల్లగొండ 1,2)

ఎవరైనా సరైన సమయంలో వ్యాక్సిన్లు వేసుకోకపోతే చాలా ప్రమాదాలకు గురవుతారు. ముఖ్యంగా చిన్నపిల్లల టీకాలు తీసుకోకపోతే చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా ఇమ్యూనైజేషన్ వల్ల 99శాతం మేరకు పోలియో కేసులు తగ్గాయి. ఈ సందర్భంగా ప్రపంచ ఇమ్యూనైజేషన్ వారోత్సవాలు ఏప్రిల్ 24 నుంచి 30వరకు నిర్వహిస్తారు. ఈసందర్భంగా రోగ నిరోధకత గురించి ప్రజలలో అవగాహన కల్పించడం, అందరిలోనూ పెంచడం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం. వ్యాక్సిన్లు అనేవి ప్రాణాలను కాపాడతాయి. వ్యాధుల నుంచి రక్షణ ఇస్తాయి.

**ముందస్తు టీకాతో పలు రకాల వ్యాధులు దూరం..**

అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 16సంవత్సరాల పిల్లల వరకు వివిధ వ్యాధుల నివారణ కోసం ముందస్తుగా టీకా తీసుకోవడంతో పలురకాల వ్యాధులు ప్రబలకుండా అరికట్టవచ్చు. దీనికోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శనంలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ఇందుకు



అనుగుణంగా ప్రభుత్వ ఆస్పత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిరోధక టీకాలు అందుబాటులో ఉన్నాయి. వీటిపై ప్రజల్లో అవగాహనను మరింత పెంచాలనే లక్ష్యంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏటా ప్రత్యేకమైన నినాదంతో ఏప్రిల్ చివరివారంలో ప్రపంచ ఇమ్యునైజేషన్ వారోత్సవాలను నిర్వహిస్తోంది. దీని ప్రకారం సోమవారం నుంచి ఈనెల 30వ తేదీ వరకు వారోత్సవాలను వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించనుంది. ఈసారి ఇమ్యునైజేషన్ వారోత్సవాల్లో 'ద బిగ్ క్యాచ్ అప్' నినాదంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శనం చేసింది. ఇటీవల కోవిడ్-19 నివారణ టీకాతో వ్యాధిని చాలామటుకు అదుపులో పెట్టగలిగారు. ముందస్తు వ్యాక్సిన్‌తో పిల్లల్లో కలరా, మశూచి తదితర వ్యాధులు దరిదాపుల్లోకి రావడం లేదు. గతంలో కొన్ని రకాల టీకాలను మాత్రమే ప్రభుత్వం సరఫరా చేయగా మిగతా కొన్ని రకాలను ప్రైవేటులో తీసుకోవాల్సి వచ్చేది. దీనివల్ల పేద ప్రజలకు ఆర్థికంగా భారంగా పరిణమించేది. ఇప్పుడా ఇబ్బందులు లేకుండా అన్ని రకాల టీకాలను ప్రభుత్వ ఆస్పత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకురావచ్చు. ఆయా అంశాలపై ప్రపంచ వ్యాప్తగా ప్రజల్లో సంపూర్ణ అవగాహన కల్పించాలనే లక్ష్యంతో 2012 నుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థ 'ప్రపంచ ఇమ్యునైజేషన్ వారోత్సవాలు' నిర్వహిస్తుంది.

**అందుబాటులో వ్యాక్సిన్లు..**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన అన్ని రకాల టీకాలు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వ వైద్యాధికారులు చెబుతున్నారు. ఒక్క ఆదివారం మినహా ప్రతి రోజు పిల్లలకు టీకా వేస్తారు. ఇక్కడ ఉచితంగా ఇస్తున్న కొన్ని రకాల టీకాలను ప్రైవేటులో తీసుకుంటే వేలరూపాయల వరకు ఖర్చవుతుందన్నారు. టీకా కోసం ఆస్పత్రిలో ప్రత్యేక విభాగం ఉందన్నారు. ప్రైవేటుకు వెళ్లి ఆర్థికభారానికి గురయ్యేకంటే ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా ఇచ్చే ఈ సదుపాయాన్ని ప్రజలు వినియోగించుకోవాలని వైద్యాధికారులు చెబుతున్నారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మె షురూ

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త



జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సమ్మె షురూ చేశారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేస్తూ జీవో విడుదల చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగాగుర్తించాలని తదితర డిమాండ్లతో ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో శుక్రవారం నేరేడుచర్ల మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు టెంట్ వేసి బైఠాయించి సమ్మెబాట పట్టారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం సూర్యాపేటజిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ నరసింహా మాట్లాడుతూ 2018లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా నియామకమైనామన్నారు. గడువు తీరిపోయినప్పటికీ తమను క్రమబద్దీకరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో సమ్మె నోటీస్ జారీ చేసి సమ్మెలోకి దిగామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ జూనియర్ కార్యదర్శులు సందీప్‌రెడ్డి, వెంకట్,సంజీవ, రమ, ప్రేమలత, సుజాత, అరుణశ్రీ,పద్మ, వెంకటేష్, శివకృష్ణ తదితరులున్నారు.

## నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న సిఎంఆర్ఎఫ్

**- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు శ్రీలతారెడ్డి**

నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను శుక్రవారం నేరుగా లబ్దిదారుల గృహాలకు వెళ్లి పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో వారి వారి పార్టీలకు చెందిన అతి కొద్ది మంది వ్యక్తులకు మాత్రమే ముఖ్యమంత్రి సహాయనిధి అందేదని, కానీ నేడు రాజకీయాలకు అతీతంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి లబ్ధి చేకూర్చుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, గ్రంధాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, నాయకులు లూకాస్, బుడిగ చంద్రయ్యగౌడ్, గంట సైదులు, షేక్ ఇస్తియాక్, కొమరాజు వెంకట్, కైరున్‌బి, బి.శ్వేత, మామిడి వెంకన్న, టి.శ్రీకాంత్, నక్క గిరిబాబు, షేక్ సైదా,భిక్షం, ఇంజమూరి శంకర్, జాను తదితరులు పాల్గొన్నారు.

## బిసి మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త

బిసి మహిళలు అన్నిరంగాలలో ముందుండాలని తద్వారా బిసి కుటుంబాలలో ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని బిసిసంక్షేమసంఘం హుజూర్‌నగర్ పట్టణ మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప అన్నారు. శుక్రవారం పట్టణంలో బిసి మహిళ సంక్షేమ సంఘం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిసి సంక్షేమసంఘం మహిళ కమిటీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా శ్రీపాద అర్చనదేవిని నియమిస్తూ ఆమె నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిసి మహిళలు అనేక రంగాలలో వెనుకబడి ఉన్నారని వారి స్వయం ఉపాధికిప్రభుత్వం రుణాలు మంజూరు చేయాలని, సమాజంలో 52శాతం ఉన్న బిసి జనాభాకు అనుగుణంగా ప్రభుత్వం పథకాలు అందజేయడం లేదని, సత్వరమే కేంద్ర ప్రభుత్వం బిసి జనగణన చేపట్టాలని డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, జక్కుల వెంకటేశ్వర్లు, గొల్లగోపు రాము, జక్కుల సీతమ్మ, తాళ్లూరి విజయ, దొంతగాని మమత, బొల్లం వీరకుమారి, గొల్లగోపు పార్వతి, గడ్డం ఉమ, శెట్టి ఉమ, జక్కుల చంద్రకళ, జక్కుల ఉమ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

హుజూర్‌నగర్‌రూరల్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త

మండలంలోని మర్రిగూడెం గ్రామంలో శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముడెం గోపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సిఎం కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్నిప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. కావున ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని అవసరమైన వారికికళ్లజోళ్లు తీసుకోవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గల్లా సైదులు, గ్రామ బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముజీబ్, ఎంపిటిసి వెంకటేశ్వర్లు, వార్డుమెంబర్లు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్లను పరిష్కరించాలని శాంతియుత నిరవధిక సమ్మె చేపట్టిన పంచాయితీ కార్యదర్శులు

హుజూర్‌నగర్‌రూరల్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నల్లబ్యాడ్జీలు ధరించి శాంతియుతంగా నిరవధిక సమ్మె శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వం జెపిఎస్‌ను రెగ్యులర్ చేస్తూ నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పిరియడ్ కాలంగా గుర్తించాలన్నారు. ఓపిఎస్‌లను జెపిఎస్‌లుగా గుర్తించాలని పంచాయితీ కార్యదర్శుల క్యాడర్‌ను నిర్ధారించి ప్రకటించాలని, విధి నిర్వహణలో మరణించిన పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి కారుణ్య నియామకాలు చేపట్టాలని, 317 జీవో వలన నష్టపోయిన పంచాయితీ కార్యదర్శులకు న్యాయం చేసి బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు శేఖర్, కపిల్, నరేష్, నాగమణి, రేణుక, సునీత, ఇందిరమ్మ పాల్గొన్నారు.

## వీవోఏల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి

చిట్యాల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని ఐకేపీలో పనిచేస్తున్న వీవోఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలని కోరుతూ వీవోఏల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన నిరుద్యోగ నిరసన ర్యాలీ కార్యక్రమానికి ఆయన వెళ్తూ మార్గమధ్యలో చిట్యాల పట్టణ కేంద్రంలో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందిస్తూ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలనను అంత మొందించి మీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు, మండల నాయకులు సిహెచ్. దుర్గయ్య, నాగమణి, లలిత, సంధ్య, రేణుక పాల్గొన్నారు.



# నిరుద్యోగ నిరసన ర్యాలీకి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

## - హాలియాలో బైక్ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

*హాలియా, ప్రభాతవార్త. ఏప్రిల్ 28:*

నల్లగొండలో నిర్వహించే నిరుద్యోగ నిరసన ర్యాలీకి నాగార్జునాసగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం భారీగా తరలివెళ్లారు. హాలియా మున్సిపాలిటీలో నిర్వహించిన బైక్ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు రఘువీర్‌రెడ్డి, కుందూరు జైవీర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈరాయలీని పీసీసీ డెలికేట్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డిలు జెండాను ఊపి ప్రారంభించారు. హాలియా ప్రధాన వీధుల్లో బైకులు, కార్లతో భారీగా ర్యాలీ నిర్వహించి నల్లగొండకు తరలివెళ్లారు. అదే విధంగా అనుముల మండలం అన్నారం గ్రామానికి చెందిన గోదాల శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి కుందూరు రఘువీర్‌రెడ్డి, జైవీర్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెఇన, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, వెంపటి శ్రీనివాస్, పగడాల సైదులు, గౌని రాజారమేష్‌యాదవ్, పొదిల కృష్ణ, తక్కెలల్లపల్లి సైదులు, జూపల్లి శ్రీనివాస్, పిల్లి అంజనేయులు, శ్రీనివాస్‌రెడ్డి, నకిరేకంటి సైదులు, మజహార్ మొహినుద్దీన్, కోట నాగిరెడ్డి, బూడిద విజయన, నర్సింహా, పాండునాయక్, కుక్కడాల అంజనేయులు,





వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం రమణయ్య, వసంత్‌కుమార్, ఏసురనాజు, గౌతమ్, అనిల్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉచిత వేసవి శిక్షణ శిభిరాలు

## -10 గ్రామాలలో మే 1 నుండి 31 వరకు

*భువనగిరి, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉచిత వేసవి శిక్షణ శజభిరములు మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలోని 10 గ్రామీణ ప్రాంతాలలో మరియు 6 అర్బన్ ప్రాంతాలలో 14 సంవత్సరాలలోపు పిల్లలకు ఉదయం, సాయంత్రం వేళల్లో వివిధ క్రీడా అంశాలలో నిర్వహించబడుతుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ థీవారీ తెలిపారు. నిర్వహించబోయే ఉచిత వేసవి శిక్షణ శిభిరములను మరియు క్రాఫ్ట్ పెంయింటింగ్ శిక్షణ తరగతులను ఉపయోగించుకోవాలని కోరారు. శిక్షణ నిర్వహించబోయే కోచులకు అనుమతి పత్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. శిక్షణ శిభిరములకు సంబంధించిన శిక్షకులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారికే ధనుంజనేయులు జరిగింది. ఈ సమావపేశంలో ఉచిత వేసవి శిక్షణ శిభిరములు నిర్వహించేటప్పుడు తీసుకునే జాగ్రత్తలు, క్రీడా మైదానమును ఏర్పాటు చేసుకునే విధానం, 14 సంవత్సరాలలోపు పిల్లలకు శిక్షణ ఇవ్వడం గురించి వారితో సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ధనంజనేయులు మాట్లాడుతూ .. 14 సంవత్సరాలలోఉప బాల బాలికలకు ఏర్పాటు చేసిన గ్రామీణ ఆపంతాలలో, అర్బన్ ప్రాంతాలలో క్రీడలను సద్వినియోగ పరుచ్చుకోవాలని, అదేవిధంగా పిల్లలకు క్రాఫ్ట్ మరియు



పెయింటింగ్ విభాలకు సంబంధించిన శిక్షణ ఇవ్వబడుతుందని, తల్లిదండ్రులు వారి పిల్లను ప్రోత్సహిస్తూ వాళ్ళను క్రీడల వైపు మల్లే విదంగా ప్రయత్నం చేస్తూ వాళ్ళని ఉచిత శిక్షణ శిభిరాలకు వచ్చే విధంగా తల్లిదండ్రులు సహకరించాలని, ఈ యొక్క ఉచిత క్రీడా శిక్షణ శిభిరములు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సాయంకాలం 5 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టైక్వాండో అసోసియేషన్ జిల్లా సెక్రటరి గుర్రం కృష్ణ, పీఈటి పూల నాగయ్య, యాట సందీప్, గూడూరు శ్రీనివాస్, ఐలయ్య, ఆంజనేయులు, నరేష్, నరసింహా, కొండేటి శ్రీకాంత్, మల్లేష్‌గౌడ్, సైదులు కుమార్, భరత్, నవభారత్ యోజన సంఘం అధ్యక్షుడు సరగడ కరుణ్, ఆఫీసు సిబ్బంది సిలువేరు సైదులు, జీ.మురళి, జయ పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమ్మెకు నగారా

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 28 ప్రభాతవార్త*



రేషన్ డీలర్ల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించి వారికి గౌరవ వేతనం చెల్లిస్తామని చెప్పి ఇప్పటివరకు ప్రభుత్వం అమలు చేయని నేపథ్యంలో జూన్5 నుండి సమ్మె బాట పట్టాలని రేషన్ డీలర్లు సిద్ధమవుతున్నారు.కమిషన్లు లేక పోషణ భారం భరించలేక తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకుటుంన్నట్లు డీలర్లు తెలిపారు.పమ్మెకు సన్నాహకంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా డిలర్లు మే 1న నార్కట్పల్లి మండలంలోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్లో 2000 మందితో గౌరవ వేతన సాధన సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గురువరాం మిర్యాలగూడెం ఎన్ఎస్పీ క్యాంపు ప్రెస్ క్లబ్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు నార్కట్‌పల్లి డీలర్ల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఉపేందర్ , సిగ భిక్షం మరియు సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో మూడు జిల్లాల జాక్ కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు వెలగల రాజయ్య, చక్రహరి, నాగరాజు, , కోటగిరి సూర్యనారాయణ, పులిచింతల సత్తిరెడ్డి, పగిళ్ల వెంకటేశ్వర్లు,కే.శ్రీనివాస్, కోయల వెంకటేశం, తవిటి మల్లారెడ్డి, చికల జనార్ధన్, సముద్రాల యాదయ్య, సత్యం, కృష్ణయ్య, వెంకట్ రెడ్డి, శివరావు, పాండయ్య, తీగల అశోక్, గొల్లపూడి శ్రీనివాస్ తదితరులు

# రేవంత్‌కు ఘన స్వాగతం

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 28 ప్రభాతవార్త*



నిరుద్యోగుల ఉసురుతీస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని తీరును ఎంగట్టడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యార్థి నిరుద్యోగుల నిరసన ర్యాలీలో పాల్గొనడానికి వచ్చిన టిపిసిసి తెలంగాణ చీఫ్ రేవంత్ రెడ్డికి నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది.భారీ గజమాలతో ఆయనను స్వాగతించి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ప్రజల పార్టీయేనని నినాదాలు చేశారు.రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు తప్పక గుణపాఠం నేర్పుతారని ఆయన అన్నారు.ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త, నాయకులు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, సమ్మద్, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం వారంతా మహాత్మాగంధి విశ్వవిద్యాయలం నుండి నల్లగొండ వరకు జరుగు ర్యాలీకి తరలి వెళ్ళారు.

# సహాకార బ్యాంకులకు అమృత్ కాల్ పథకం ద్వారా మహర్దశ

## -నేషనల్ సెమినార్‌లో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

*భువనగిరి, ప్రభాతవార్త :*



అమృత్‌కాల్ పథకం ద్వారా సహకార సంస్థ బ్యాంకులకు సంఘాలకు మహర్ధశ రానున్నదని జాతీయ సెమినార్ అభిప్రాయ పడింది. చెన్నై నగరంలో శుక్రవారం ఎన్ఏఎఫ్ఎస్‌సీవోబీ నిర్వహించిన జాతీయ సెమినార్ కార్యక్రమానికి తమిళనాడు రాష్ట్ర సహకార మంత్రి పెరియా కురప్పన్ అతిధిగా తెలంగాణ రాష్ట్ర అపెక్స్ బ్యాంకు చైర్మన్ కొండూరు రవీంద్రరావు అధ్యక్షతన సెమినార్ జరిగింది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా రాబోయే 25 సంవత్సరాలకు సహకార బ్యాంకులు మరింత అభివృద్ధి చెంది బ్యాంకింగ్ రంగంలో కో.ఆపరేటివ్ బ్యాంకుల మార్కెట్ షేర్ 40 శాతం కంటే మించే విధంగా కార్యాచరణ రూపొందించుతూ తీర్మానించినట్లు రాష్ట్ర సహకార అపక్స్ బ్యాంకు చైర్మన్ ఉమ్మడి నల్గొండ జిల్లా సహాకార కేంద్ర బ్యాంకు చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా సాంకేతికను అందిచుప్పుకుని యువతను భాగస్వామ్యం చేస్తూ ముందుకు వెళ్ళాలని తీర్మానించినట్లు పేర్కొన్నారు. సాంకేతికను అందిపుచ్చుకుని యువతను భాగస్వామ్యం చేస్తూ ముందుకు వెళ్ళాలని సమావేశం తీర్మాంచింది.ఈ సెమినార్‌లో ఉమ్మడి నల్గొడ జిల్లా డీసీసీబీ సీఈవోకే మదన్మోహన్‌కు వివరించారు.

# రైతులకు న్యాయపరమైన సేవలను అందిస్తాం

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 28 ప్రభాతవార్త*



వ్యవసాయానికి సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్నా రైతులకు వ్యవసాయ న్యాయ సలహా కేంద్రం (అగ్రీ లిగల్ ఎయిడ్ క్లినిక్) ద్వారా సహాయం చేస్తామని, అదే విధంగా వారి హక్కులు మరియు బాధ్యతలను తెలియజేయడంతో పాటు సమస్యలను పరిష్కరించేందుకు పారాలీగల్ వాలంటీర్ ఎల్లవేళలా అ ందుబాటులో ఉంటారని నల్లగొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ ఎం.నాగరాజు తెలిపారు.గురువారం నార్కట్‌పల్లిలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.కార్యక్రమంలో అదనపు జడ్జి జయరాజు, బి.తిరునతి, న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.దీప్తి, వ్యవసాయ సంయుక్త సంచాలకులు వై.సుచరిత ,పారా వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర చికిత్స ప్రాణాలను కాపాడుతుంది

*నార్కట్‌పల్లి, ఎప్రిల్ 28 ప్రభాతవార్త*



అనుకోకుండా కార్డియాక్ అరెస్టయిన వారికి సిపిఆర్ వల్ల 50 శాతం వరకు మళ్ళీ మామూలు స్థితికి తీసుకువచ్చే అవకాశం ఉంటుందని మండల వైద్య అధికారి డా॥సారా సుల్తానా అన్నారు.గురువారం నార్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నార్కట్‌పల్లి, అక్కెనపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బందికి నల్లగొండ వైద్య శాఖ ఆధ్వర్యంలో సిపిఆర్ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ఆధ్యక్షతన ఏర్పాటు చేశారు.సడెన్ కార్డియాక్ అరెస్ట్ అయిన స్థితిలో కార్డియో పల్మనరీ రిసెసిటేషన్ (సిపిఆర్) ప్రక్రియ ద్వారా ఛాతిపై నిమిషానికి 100 నుండి 120 కంప్రెషన్స్ చూయడం, అవసరమైతే నోటిపై నోరు ఉంచి గాలిని పంపడం ద్వారాఆకస్మికంగా ఆగిపోయిన రోగులను బ్రతికించవచ్చని శిక్షకులు డా॥ప్రదీప్ బాబు వివరించారు.కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు, విమల , బి.పద్మ, చంద్రకళ, శైలజ, శేఖర్,గీత, లిల్లిగ్రేస్, శ్రీనయ్య, రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమబద్ధీకరించాలి

తుర్కపల్లి, ప్రభాతవార్త :

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమబద్ధీకరించాలని మండల పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దార మహేందర్, శ్రీనివాస్, సందీప్‌రెడ్డి, వెంకటేష్, సుప్రజ, సురేష్, లాలయ్య, కొండయ్య, మహేష్, రోజా, బాలరాజు, సోమేష్‌నాయక్, నాగరాజు, మధు, ఆంజనేయులు, సాయికుమార్, అల్తాఫ్, మనీప్రసాద్, స్వరూప,



చంద్రమౌళి, అరుణ్‌కుమార్, గణేష్, జ్యోతి, శిరీష, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన సదస్సు

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో శుక్రవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ రవీందర్‌నాయక్ మాట్లాడుతూ .. కుష్టు వ్యాధి మొదట్లో గుర్తించి వైద్యం తీసుకున్నచో పూర్తిగా నయమవుతుందని, అన్ని రకాల మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందజేస్తున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధిపై డాక్టర్‌లకు, సిబ్బందికి తగు సూచనలు, సలహాలను అందజేశారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ వైద్యులు పాపారావు, డాక్టర్ ప్రశాంత్, పీహెచ్‌సీ డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ రాహుల్‌కుమార్‌గౌడ్, డాక్టర్ రాహూల్, డాక్టర్ శ్రీవాత్సవ్, డాక్టర్ మౌనిక, సీహెచ్‌వో రాజయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,



జోషి, సునీల్‌కుమార్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు, తదతరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం ఒక వరం

తుర్కపల్లి, ప్రభాతవార్త :

పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ఒక వరమని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలంలో వెంకటాపూర్ ఒకటి, వేల్పుపల్లి ఒకటి బత్తాయిపల్లి, ఇబ్రహీంపూర్, ఎం.జీ.బండల్ ఒకటి, వీరారెడ్డిపల్లి నాలుగు, తిరుమలాపూర్ నాలుగు, గంధమల్ల 10, కొండాపూర్ 2, వాసాలమర్రి 1, గోపాల్పూర్ ఒకటి, దయ్యం బండతండ 4, కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల్లో కళ్యాణ లక్ష్మి పథకం ఒకటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, జడ్పీవైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొమ్మిటి శెట్టి నర్సింహులు, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచ్‌లు కల్లూరి ప్రభాకర్‌రడెడ్డి, గుడిపాటి శ్రీవాణి, అమరసింహారెడ్డి, వెన్నుకుచ్చి



రామ్మోహన్‌శర్మ, నాగారం మహేందర్, జక్కుల శ్రీవాణి, వెంకటేష్, నాంసాని సత్యనారయణ, సాగర్లవాణి పరమేష్, పోగుల ఆంజనేయులు, అన్ని గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మే 1న జరిగే రేషన్ డీలర్ల సమావేశాన్ని జయప్రదం చేయండి

వలిగొండ ప్రభాతవార్త:



మే 1న నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లిలోని రేణుక ఎల్లమ్మ గార్డెన్‌లో జరిగే రేషన్ డీలర్ల సమావేశాన్ని జయప్రదం చేయాలని మండల రేషన్ అధ్యక్షులు పాశం స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రేషన్ డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సమావేశానికి మండలంలోని రేషన్ డీలర్లు హాజారు కావాలని కోరారు. రేషన్ డిలర్లకు కనీసం నేలకు రూ.30వేలు వేతనం చెల్లించాలి, డీలర్ కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వనగంటి రామహరి, కార్యదర్శి ఎండి.జాంగీర్, గౌరవ అధ్యక్షులు నూనే రఘు, జిల్లా కార్యవర్గ సభ్యులు కట్టెల నర్సయ్య, డిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలి

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



భూధాన్ పోచంపల్లి మండలంలో పనిచేస్తున్న జూనియర్, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు ముందస్తు సమ్మె నోటీసును శుక్రవారం అందజేసి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శాంతియుత నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. జూనియర్ కళాశాల కార్యదర్శులను ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని, నాలుగు సంవత్సరాల శిక్షణ కాలాన్ని సర్వీస్‌గా పరిగణించాలని, నాలుగు సంవత్సరాల కాల పరిమితి పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, రాజశేఖర్‌రెడ్డి, నరసింహా, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, రంజిత్‌రెడ్డి, అరుణ, మాధురి, పరమేష్, రమేష్, సుశాంత్, అంజలి, శ్రీకాంత్, సుభాష్, సునీత, నరేష్, సుమలతలు పాల్గొన్నారు.

## జేపీఎస్‌ను రెగ్యులరైజ్ చేయాల్సిందే ..

గుండాల, ప్రభాతవార్త :



జూనియర్ కళాశాల కార్యదర్శులను ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని, నాలుగు సంవత్సరాల శిక్షణ కాలాన్ని సర్వీస్‌గా పరిగణించాలని, మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో శాంతియుతంగా నిరవధిక సమ్మె మొదలుపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ .. నాలుగు సంవత్సరాల కాల పరిమితి పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసచారి, ఎం.రాజు, ప్రియాంక, డీ.రాజు, బాలలక్ష్మి, విజయ, సరిత, సైదులు, రమేష్, నూరోద్దీన్, మధు మౌనిక, నాగరాజు, రామ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు

## కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శం ..

తుర్కపల్లి, ప్రభాతవార్త :



కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శమని సర్పంచ్ సోక్కుల మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. శుక్ల పటానికి సంబంధించిన అంధత్వ నుండి నివారణ, దూరపు చూపు, దగ్గరు చూపు పరీక్షలు, కంటి మందులు, అద్దాలు ఉచితంగా అందజేస్తారని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్‌బాబు, ఉపసర్పంచ్ దేశపాండే లక్ష్మి, పీహెచ్‌సీ డాక్టర్ సుధీర్‌రెడ్డి, కంటి వెలుగు ప్రోగ్రాం డాక్టర్ వినోద్, డాక్టర్ శ్రీవాత్సవ్, సీహెచ్‌వో రాజయ్య, పీహెచ్ఎన్ బిస్మిల్లాబి, ఏఎన్ఎంలు కరీంబీ, పద్మావతి, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, ఆశావర్కర్ మంజుల, కో.ఆప్షన్ సభ్యులు లక్ష్మి, జాగిల్లాపురం ఎట్టయ్య, రాళ్ళబండి సుగ్రీవాచారి, గురు శ్రీశైలం, జాగిల్లాపురం సత్యనారాయణ, ఇంద్రపాల బాలకృష్ణ, స్వామి, దాసరి గోపాల్, పాంగల మహేష్, విబీకే శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఆంజనేయ స్వామి మహా పడిపూజ

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో శ్రీఆంజనేయ స్వామి మాల ధారణ స్వామి పోగుల శ్రీనివాస్ గృహంలో శ్రీఆంజనేయ స్వామి మహాపడిపూజను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, ఆంజనేయ స్వామికి అభిషేకాలు నిర్వహించిన పడిపూజను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వాసాలమర్రి ప్రాంతమంతా ఆంజనేయస్వామి నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు, గురుస్వామి, ఉడుత ఆంజనేయులు, స్వాముల పోగుల నర్సింలు, పలుగుల మధు, మంగయ్య, వెంకటేష్, కొండం నాగరాజు, దీపక్, పబ్బోజు వీరబ్రహ్మాచారి, సాయి, పాల సంఘం చైర్మన్ మల్లేష్, పలుగుల భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన

**వలిగొండ ప్రభాతవార్త:** వలిగొండ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం వ్యసాయ కళాశాల రాజేంద్రనగర్ హైదరాబాద్ నాబార్డు తెలంగాణ సౌజన్యంతో రైతు ఉత్పత్తి దారులకు పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్, ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేషన్ డాక్టర్ కే.మధుబాబు మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానం, విస్తరణ, పంటలలో తక్కువ దిగుబడి, మార్కెట్ అనుబంధ యాజమాన్య పద్ధతులపై పంటలకు తగిలే చీడ పీడల నివారణకు చేపట్టవలసిన పద్ధతులపై వరి, పత్తి, మొక్కజొన్న పంటల ద్వారా అధిక దిగుబడి పొందే పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు డీడీఎం ఎం.వినయ్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్.ఉపేందర్, డీపీఏ టీటీసీ కోఆర్డినేటర్ డాక్టర్ బి.అనిల్, సైంటిస్టు బి.మధు, డాక్టర్ శైలజ, వలిగొండ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ అధ్యక్షులు ఎం.బాలశౌర్య, సీఈఓ



బి.ఆంజనేయులు, డైరెక్టర్ బి.భాగ్యమ్మ, బి.రాము, పి.నర్సయ్య, యాదగిరి, బి.భాగ్యమ్మ, బి.రాములు, పి.నర్సయ్య, యాదగిరి, సృజన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిరసన

**అడ్డగూడూరు ప్రభాతవార్త:** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొవిషనరీ కాలపరిమితి మూడు సంవత్సరాల గడువు తీరిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన విధంగా పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు, ఉద్యోగ భద్రత మొదలగు అంశాలు, సమస్యలపై స్పష్టత లేకపోవడంతో ఆందోళనతో తెలంగాణ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా అడ్డగూడూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్లను, సమస్యలను నెరవేర్చే వరకు పలువురు పంచాయతీ కార్యదర్శులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం మాతో ఊడిగం చేయించుకుందని, పంచాయతీ పరిపాలన విధానం ప్రభుత్వ పథకాల అమలు తీరు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి సేవలందించినందుకు గాను మాపై కక్షపూరిత ధోరణితో నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, వెంకటేష్, ఇస్మాయిల్, నరేష్, చంద్రశేఖర్, గిరిబాబు, శైలజ, అనిత, భాగ్యలక్ష్మి, శ్రీశైలం, ఉదయ్ కిరణ్, స్వామి పాల్గొన్నారు.



# ప్రధాని మోదీ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీ

**రాజాపేట ప్రభాతవార్త:** ప్రధాని మోదీ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా మే2వ తేదీన రాజాపేట మండలంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం తెలిపారు. శుక్రవారం రాజాపేట మండలంలో కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేసిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఉదయం ఎనిమిది గంటల నుండి రాత్రి వరకు మండలంలోని అన్ని గ్రామాలలో బైక్ ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. రాజాపేటలో ప్రారంభమై పాముకుంట, పుట్టగూడెం, కొండ్రేటి చెరువు, మల్లగూడెం, సింగారం, కొత్తజాల, పాతజాల, కుర్రారం, బోంధుగుల, గోధుమగుంట, సోమవారం, దూది వెంకటాపురం, నమిల, బసంతాపురం, కాల్వపల్లి, రఘునాథపురం, పొట్టి మర్రి, చల్లూరు, బేగంపేట, రేణిగుంట, నరసాపురం గ్రామాల్లో ముగింపు సమావేశం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములుతోపాటు పలువురు జిల్లా నాయకులు పాల్గొంటారని చెప్పారు. 14 ప్రధాన డిమాండ్లతో పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




# శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం

**-రూ.30,116లను అందజేసిన బీసు చందర్‌గౌడ్ దంపతులు**

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:** ఆత్మకూరు(ఎం) గ్రామంలోని ఇందిరానగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి ఆత్మకూరు(ఎం) మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, ధనలక్ష్మి(రైతుబంధు సమితి డైరెక్టర్) దంపతులు తమ వంతు సహాయంగా రూ.30,116 అందజేశారు. అనంతరం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కోరే వెంకన్న, గట్టు శ్రీను, గట్టు శంకర్, కూరెళ్ల కృష్ణయ్య, గంగారపు చంద్రయ్య, గద్దమీది కనకయ్య, మేడే యాదయ్య, ఇంజమూరి నరసింహ, గట్టు శేఖర్, వేముల అశోక్, వేముల నరసింగరావు, గట్టు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# పండుగ వేళ శాంతి భద్రతలకు సహకరించాలి

**-డీసీపీ రాజేష్ చంద్రాను కోరిన గ్రామ సర్పంచ్**

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణ కేంద్రంలో త్వరలో నిర్వహించనున్న బొడ్డాయి నాభి శిల ఆది పరాశక్తి ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరీ ముఖ్యంగా మే 6న శనివారం నిర్వహించే ఊరి పొలిమేర పొత్తి పోసే కార్యక్రమంలో బస్సు సర్వీసులను, ట్రాఫిక్‌ను మళ్లించాలని యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ రాజేష్ చంద్రాకి అఖిలపక్ష నాయకుల సమక్షంలో సర్పంచ్ జన్నాయికోడే నగేష్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు యాస లక్ష్మారెడ్డి, కోరే బిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, రచ్చ గోవర్ధన్, గజరాజు కాశీనాథ్, ఎద్దు వెంకటేశ్వర్లు, పాశం అనంతరెడ్డి, దొంతరబోయిన భాస్కర్, ఎలగందుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సైని సన్మానించిన వైఎస్సార్‌టీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**



భూధాన్ పోచంపల్లిలో నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్సై మందడి విక్రమ్ రెడ్డిని వైఎస్సార్‌టీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు సగ్గు శ్రీకాంత్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. అనంతరం తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి వారి తలంబ్రాలు, పట్టు వస్త్రాలను అందజేశారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదగిరిగుట్టలో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నివాసంలో యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామానికి చెందిన 9 మందికి, పెద్ద కందుకూరు గ్రామంకి చెందిన ఇద్దరికి కళ్యాణ్ లక్ష్మి చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిట్ట వెంకయ్య, వంగపల్లి ఎంపీటీసీ రేపాక మౌనిక మహేందర్, ఉపసర్పంచ్ రేపాక స్వామి, యూత్ నాయకులు కానుగు అనిల్, రేపాక నవీన్, అధికారులు పాల్గొన్నారు.

# ఆకస్మిక మరణాలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన

**అడ్డగూడూరు ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల



వైద్యాధికారి జీ.ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన ప్రస్తుత కాలంలో ఆకస్మికంగా సంభవించే మరణాలపై గుండెపోటు లాంటివి సంభవించినప్పుడు చేయాల్సిన చికిత్స గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలీస్ శాఖ వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సీపీఆర్ శిక్షకుడు డాక్టర్ కే.హేమంత్‌కుమార్ హాజరై గుండెపోటు సంభవించినప్పుడు(ఎదపై) చాతిపై ఒత్తిడి చేయడంతో అప్పటివరకు ఎలా సంరక్షించవచ్చు అనే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దర్శనాల అంజయ్య, ఎస్ఐ జి.ఉదయ్‌కిరణ్, పోలీసు సిబ్బంది, శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# నిరసన ర్యాలీకి తరలిన నాయకులు

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలం నుండి నల్లగొండలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీ సభ కార్యక్రమానికి శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలివెళ్లారు.



## అంబేద్కర్ స్ఫూర్తితో నేటి యువత పయనించాలి

**తుంగతుర్తి 28 ప్రభాతవార్త**

ఈ దేశానికి అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో నేటి యువత పయనించాలని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఉస్మానియా యూనివర్సిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ కాసిం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉన్నత విద్యను అభ్యసించి న్యాయ, సామాజిక ఆర్థిక శాస్త్రాలలో పరిశోధన చేయడంతో పాటు న్యాయవాదిగా ఆర్థికవేత్తగా రాణించి దళితుల సామాజిక రాజకీయ హక్కులు భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారని అన్నారు. నిరక్షరాస్యత అజ్ఞానం మూఢ నమ్మకాల నుండి సామాజికంగా వెనకబడ్డ వారిని విముక్తి చేయడం కోసం విద్య అనే ఒక సాధనాన్ని అలవర్చుకోని ఈ దేశానికి దశ దిశ చూపించిన మహానుభావుడు అభినవ అంబేద్కర్ అని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ దార్శనికత స్ఫూర్తిదాయకమైన జీవితం అతని ఆలోచనలు దేశానికి స్ఫూర్తిదాయకంగా పనిచేశాయని అన్నారు. భారతదేశంలో ఉన్న అంటరానితనాన్ని పారదోలేందుకు కృషి చేశాడని అన్నారు. అణగారిన వర్గాలలో విద్య సంస్కృతిని పెంపొందించేందుకు కృషి చేశాడని అన్నారు. ఆ రోజుల్లో అంటరాని వారు దేవాలయాల్లో బడులలో పూర్తిగా నిషేధం ఉందని గ్రహించి వారి కోసం ఉద్యమం చేపట్టాడని



అన్నారు. ఆయన రచించిన భారత రాజ్యాంగం వల్ల అట్టడుగు బడుగు బలహీన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించిన మహానుభావుడు అని అన్నారు. అతడి జీవితం మొత్తం పోరాటాల ద్వారానే జరిగిందని విద్యా ప్రతిభ ధృడ సంకల్పంతో జీవితంలో ప్రతి అడ్డంకిని అధిగమించవచ్చని నిరూపించాడని అన్నారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం ప్రభుత్వ నిర్మాణం ఏలా ఉండాలి పరిపాలన ఏలా జరగాలి అనే విషయాలను రాజ్యాంగంలో పొందుపరిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పుల్లయ్య, చింతకుంట్ల శ్రీనివాస్, జోగునూరి సుందర్‌రావు, శ్రీను, వెంకన్న, వయ్యా యాదమ్మ, చిలుకూరు వెంకన్న, నవీన్, శ్రీనివాస్, వెంకన్న, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి

**తుంగతుర్తి 28 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంలో కొందరు ఎమ్మెల్యేలు అవినీతికి ప్పాడ్డారని సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రకటించడం ప్రభుత్వ పథకాల్లో అవినీతి జరుగుతుందని నిర్ధారణ అయిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ పథకంలో ఎమ్మెల్యేలు మూడు లక్షల రూపాయలు అడ్వాన్స్‌లు తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయని దీన్ని ముందుగానే బిజెపి పార్టీ పథకంలో అవినీతి జరుగుతుందని చెప్పామని తెలిపారు. దళితుల సొమ్ము దళారుల పాలవుతుంటే సిఎం వారిపై చర్యలు తీసుకోక హెచ్చరికలకే పరిమితమయ్యారని అన్నారు. నిజంగా సిఎంకు చిత్తశుద్ధి ఉంటే తప్పు చేసిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. మరీ ముఖ్యంగా కెసిఆర్‌కు మాదిగల అన్నా కాని, దళితులన్న కాని అసలే గిట్టడం లేదని అందుకు నిదర్శనం గత తొమ్మిది సంవత్సరాలుగా కెసిఆర్ కెబినేట్‌లో ఒక మాదిగ మంత్రి కూడా లేకపోవడం నిదర్శనం అని అన్నారు. మొదటగా దళిత ముఖ్యమంత్రి దగ్గర నుండి దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇప్పుడు దళిత బంధు పథకంలో అవినీతి జరిగిందని తెలిసి కూడా ఏలాంటి చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని అని ప్రశ్నించారు. ఈ పథకంలో అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు కత్తుల నరేష్, మధు, లక్ష్మణ్, బొంకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్దీకరించాలి

**తుంగతుర్తి 28 ప్రభాతవార్త**

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమబద్దీకరించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శాంతియుతంగా నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం 2019లో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకం చేపట్టి నాలుగు సంవత్సరాలు పైగా అవుతున్న నేటికి వారి సర్వీసు క్రమబద్దీకరించకపోవడం అన్యాయమని అన్నారు. పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజేషన్ చేస్తూ జివోను విడుదల చేయాలని గడిచిన నాలుగు సంవత్సరాల కాలాన్ని సర్వీస్‌గా పరిగణించాలని, ప్రస్తుతం ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శుల క్యాడర్‌ని నిర్ధారించి ప్రకటించాలని మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాన్ని వెంటనే చేపట్టాలని అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్ కల్పించాలని అన్నారు. 317 జిలో వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరవధిక సమ్మెకు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి, వెలుగుపల్లి సర్పంచ్ వెంకన్న, ఉపాధిహామి సిబ్బంది, ఏపిఓతో పాటు క్షేత్ర సహాయకులు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జగదీష్, రమేష్, కృష్ణ, శ్రీదర్, నవీన్, శేఖర్, శ్రీకాంత్, భీమారెడ్డి, నజీర్, వెంకటలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి : సిపిఎం

**తిప్పర్తి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తిప్పర్తి మండలంలోని దుప్పలపల్లి అంతయ్యగూడెం రాయినిగూడెం, జంగారెడ్డిగూడెం, మామిడిల తిప్పర్తి ఇండ్లురు ఐకెపి మార్కెట్‌లో సిపిఎం పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తరి పేరుతో మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారని పోయిన లోడును త్వరగా దించుకోకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. వెంటనే ధాన్యాన్ని తాళ్లతో సంబంధం లేకుండా దిగుమతి చేసుకోవాలని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని మార్కెట్లలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మన్నెం భిక్షం, మండల నాయకులు భీమగాని గణేష్, దొంగరి వెంకన్న, ఆకిటి లింగయ్య, జంజరాల నాగరాజు, శ్రీను, సైదిరెడ్డి, మారయ్య, సైదులు, మల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



## దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**తుంగతుర్తి 28 ప్రభాతవార్త**

దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలని



జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సాహితి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా వ్యాధి నిర్మూలనపై నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, ఫైలేరియా లాంటి వ్యాధులు వ్యాపిస్తాయని అన్నారు. దోమల లార్వాలను పెరగకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే-ఫ్రైడేని నిర్వహించాలని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా.మమత, డా.నాగునాయక్, హెల్త్ ఎడ్యుకేటర్ షాబోద్దీన్, హెచ్ఈఓ సముద్రాల సూరి, ల్యాబ్ టెక్నిషియన్లు చొక్కమ్మ, వేణుగోపాల్, ఫార్మసిస్ట్ నాగరాజు, సతీష్, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకేపి సెంటర్లను తనిఖీ చేసిన నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు

**నకిరేకల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**

నకిరేకల్ మండలంలోని గోరెంకలపల్లి, మంగలపల్లి, నర్సింహాపురం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసి ధాన్యం సేకరణలో



జరుగుతున్న జాప్యాన్ని రైతుల ద్వారా తెలుసుకొని వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి కొనుగోలు చేసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తరలించాలని ధాన్యం కొనుగోలులో వేగంపెంచాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ రైతు సోదరులు అందరు కూడా అధైర్య పడకుండా సంయవనం పాటించాలని, చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు సోదరులు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకాశ వాణి ఎఫ్.ఎం. ట్రాన్స్‌మీటర్ ప్రారంభం

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:**

సమాచార ప్రసార మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆకాశవాణి ఎఫ్ఎం ట్రాన్స్‌మీటర్ నల్లగొండ ఇండస్ట్రీయల్ పార్కులో ఘనంగా ప్రారంభమైంది. ఢిల్లీ నుంచి భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడి చేతులమీదుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా శుక్రవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కుష్బూగుప్తా, ఆల్ ఇండియా రేడియో తెలంగాణ డిప్యూటి డైరక్టర్ జనరల్ ఆఫ్ ఇంజనీరింగ్ (డిడిజిఈ) నరేంద్ర కుమారి, డిప్యూటి డైరక్టర్ మూర్తి, ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ ఎంపి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. నేటి నుంచి నల్లగొండ ఎఫ్ఎమ్ స్టేషన్ ద్వారా పట్టణానికి 20కిలోమీటర్ల రేడియస్ పరిధిలో ఎఫ్ఎం సేవలు అందరికి అందనున్నాయి. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ కుష్బూ గుప్తా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన సరైన సమాచారం, ప్రసారాలు అందించే ఆకాశావాణి ద్వారా నల్లగొండలో ఎఫ్ఎం రేడియో స్టేషన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నల్లగొండ మరియు దేవరకొండలో ఎఫ్ఎంస్టేషన్లు ప్రారంభించుకోవడం సంతోషకరమని తెలిపారు.



## గురుకులం పాట పోస్టర్ ఆవిష్కరణ

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

శుక్రవారం రోజు యాదవ సంఘం భవనంలో సింగర్ మంజుల యాదవ్ రూపొందించిన గురుకులం పాట పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా యాదవ సంఘం, ఉద్యోగుల సంఘం, యువజన సంఘాల నాయకులుఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులందరూ మంజుల యాదవ్‌ని సన్మానించారు. మంజుల యాదవ్ భవిష్యత్తులో గొప్ప సింగర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. గురుకులం సాంగ్ యూట్యూబ్‌లో ఆదివారం రోజు విడుదల అవుతుందని ప్రతి ఒక్కరూ మంజుదుర్గం గానం యూట్యూబ్ ఛానల్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకొని సాంగ్‌ను వీక్షించడమే కాకుండా తెలిసిన బంధుమిత్రులు అందరికీ షేర్ చేసి అత్యధిక వ్యూస్ వచ్చేలా తోడ్పడాలని అన్నారు. సింగర్ మంజుల యాదవ్ భవిష్యత్తులో మరిన్ని పాటలు రాయడానికి తమవంతుగా విద్యావేత్త గుండెబోయిన లింగయ్య యాదవ్ రూ. 5వేలు, మేకల యాదన్న యాదవ్ రూ.5వేలు, జిల్లా యాదవ ఉద్యోగ సంఘం (తరాల పరమేష్ యాదవ్) రూ.5వేలు, మద్ది శ్రీనివాస్ యాదవ్ రూ.5వేలు, గంగుల చందు వంశీ యాదవ్ రూ. 5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



## అకాల వర్షాలతో ఆందోళన చెందున్న రైతులు:

### రైతు సంఘం రాష్ట్ర నాయకులు కందాల ప్రమీల

కేతేపల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

కేతేపల్లి మండలంలోని చీకటిగూడెం, ఉప్పలపహాడ్ పిఏసిఎస్ సెంటర్‌లను తెలంగాణరైతు సంఘం మరియు సిపిఎం పార్టీ సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కందాల ప్రమీల మాట్లాడుతూ గత వారము రోజుల నుండి కురిసిన వర్షాలకు ధాన్యం రాశులు తడిసి ఆరబెట్టుటకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణము మబ్బులుగా వుండి వర్షము వచ్చే విధముగా వున్నందున రైతాంగము ఆందోళన గురి అవుతున్నారు. కాంటా వేసిన బస్తాలు సెంటర్‌లలో లారీలోని బస్తాలు తడుస్తున్నాయి. మిల్లర్లు లారీలు దిగుమతిలో 3 నుండి 5 రోజుల ఆలస్యం అవుతుంది. సెంటర్‌లో వ్యవసాయ అధికారులు సర్టిఫై చేసిన ప్రతి లారీకి నాణ్యత లోపముగా చూపిస్తు ప్రతి లారీకి కింటాల కొద్ది ధాన్యాన్ని తూకము తగ్గిస్తున్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్నవెంకులు, మండల కార్యదర్శి చింతపల్లి లూర్దుమారయ్య, మండల కమిటి సభ్యులు చెవుగోని నాగయ్య, ఏళ్ళ అశోక్‌రెడ్డి, సాదె నాగయ్య, చంద్ర వీరయ్య, లింగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.



## నిల్వ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

మాడ్గులపల్లి ఏప్రిల్ 28 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వఉన్న ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, మాడ్గులపల్లి జడ్‌పిటిసి పుల్లెంల సైదులు అన్నారు. శుక్రవారం మండల



కేంద్రంలోని పిఏసిఎస్ ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిల్వ ఉంచిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు కల్లాల్లో పోసి మండుటెండల్లో ఎండబెట్టి రోజులు గడుస్తున్నధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని వర్షం వచ్చినట్లయితే ధాన్యం మీద కప్పుకోవడానికి కనీసం పట్టాలు ఇవ్వడం లేదని మంచినీటి సౌకర్యం లేదని ఆరోపించారు. మండుటెండల్లో రైతులు వడదెబ్బసోకి చనిపోయే ప్రమాదం ఉన్నందున అధికారులు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు ఎగుమతి చేయాలని కోరారు. రైతులు పండించిన ప్రతిగింజ కొనుగోలుచేసి ఎగుమతి చేసేంతవరకు కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా ఉండి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బట్టు రాధామాధవరెడ్డి, వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలికాంతరెడ్డి, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగెళ్ల సత్తిరెడ్డి, గండ్రవానిగూడెం సర్పంచ్ చింతకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకుంట్ల వెంకటరెడ్డి, కంకణాల నాగిరెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

### మాజీ ఎంఎల్ఏ రేపాల శ్రీనివాస్ డిమాండ్

వేములపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బుట్టదాఖలు బస్వయ్యల మాటల గారడీతో మోసం చేస్తున్నారని మిర్యాలగూడ మాజీ ఎంఎల్ఏ రేపాల శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలో ఎన్నికల సందర్భంగా కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని రేపాల ముద్రించిన తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రజల విజయానికి 10మెట్లు కరపత్రాలను, కేలండర్లను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ తను చొక్కాను తొడక్కుండా నల్లా దుస్తులు ధరించి నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రతి క్షణం ప్రభుత్వ లోపభూయిష్ట విధానాలపై పోరాడుతూనే ఉంటానని ప్రజలు తన పోరాటానికి అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో అంకెపాక రాణి, నక్క సోమమ్మ సైదులు సువార్త సరిత స్వప్న ధనమ్మ నాగమణి, స్వర్ణలత పాల్గొన్నారు.



## విఓఎల సమ్మెకు మాజీ ఎంఎల్ఏ రేపాల శ్రీనివాస్ సంఘీభావం

### రూ.11,111 ఆర్థిక సహాయం

వేములపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేసి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వేములపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట విఓఎలు చేస్తున్న సమ్మెకు శుక్రవారం 12వరోజు మిర్యాలగూడ మాజీ ఎంఎల్ఏ రేపాల శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. సమ్మెలో పాల్గొన్న విఓఎలకు చల్లని మజ్జిగ ప్యాకెట్లు, పుచ్చకాయలు పంపిణీ చేశారు. చాలీచాలని వేతనంతో వెట్టిచాకిరి చేస్తున్న తమకు సమ్మెచేసేందుకు అవసరమైన ఆర్థిక స్తోమత లేకపోవడంతో భిక్షాటన చేస్తున్నామని విఓఎలు తెలియజేయడంతో చాలించిన మాజీ ఎంఎల్ఏ రేపాల శ్రీనివాస్ తక్షణమే రూ.11,111 ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈసందర్భంగా విఓఎలు రేపాలక ఆర్థిక సామాజిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన విఓఎల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విఓఎల సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మెకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో విఓఎలు రాణి సోమమ్మ సైదులు, సువార్త సరిత, స్వప్న, ధనమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ట్రాక్ చేసి బాధితుడికి అందజేసిన గుర్రంపోడ్ ఎస్సై శివప్రసాద్

గుర్రంపోడ్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా గుర్రంపోడ్ మండలం వట్టికోడు గ్రామానికి చెందిన కేసాని యాదగిరిరెడ్డి ఇటీవల మోటార్ సైకిల్‌పై గుర్రంపోడ్ నుండి నల్లగొండ వెళుతుండగా తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. దీనిపై గుర్రంపోడ్ పోలీస్ స్టేషన్‌లో తేది 22.3.2023 రోజున ఫిర్యాదు చేయగా ఈ పిటిషన్ మేరకు ఎస్సై శివప్రసాద్, స్టేషన్ రైటర్ చిన్నబాబు సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా తన మొబైల్‌ని ట్రాక్‌చేసి శుక్రవారం రోజున బాధితునికి సెల్‌ఫోన్ అప్పజెప్పారు. ఈ సందర్భంగా తన మొబైల్‌ను ట్రాక్ చేసి తనకు అప్పజెప్పిన ఎస్సై శివప్రసాద్‌కు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపాడు.



## నిరుద్యోగ నిరసన ర్యాలీలో భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

నకిరేకల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

నల్లగొండలో టిపిసిసి ఆధ్వర్యంలో అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మరియు రాష్ట్ర



కాంగ్రెస్ నాయకులు పాల్గొనే నిరుద్యోగ నిరసన ర్యాలీకి నకిరేకల్ నియోజకవర్గం అన్ని మండలాల నుండి భారీ కాన్వాయ్‌లో కాంగ్రెస్ శ్రేణులతో జెండా ఊపి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ దైద రవీందర్ మరియు కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్దీకరించాలి

మేళ్ళచెరువు ఏప్రిల్ 28 ప్రభాతవార్త

స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల గ్రామపంచాయితీల జూనియర్ కార్యదర్శులు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ ధర్నా, నిరవధిక సమ్మె, నిరసనల కార్యక్రమాలను నిర్వహించారు. నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడ్ సర్వీస్‌ను పూర్తి చేసామని, తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేసి తమ కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కామిశెట్టి నాగేంద్రబాబు, షేక్ రషీద్, కె.ఉపేందర్, బండి రామకృష్ణ, షేక్ నాగుల్‌మీరా, చకె ౨ర రాజశేఖర్‌రెడ్డి, కాంపాటి వెంకటేశ్వర్లు, నేర్సకంటి పద్మ, ఆకాశపు పవన్‌కుమార్, పి.గురవారెడ్డి, లావుడ్య రవీంద్రతో పాటు అన్ని గ్రామపంచాయితీల జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## పీపుల్స్ మార్చ్ పాదయాత్రను జయప్రదం చేయాలి

ఆలేరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

ఈ నెల 30న జరిగే సీఎల్పీ నేత బట్టి విక్రమార్కు మల్లు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా అద్యక్షులు కుంబం అనిల్‌కుమార్‌రెడ్డి, ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి బీర్ల ఐలయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్తానిక పట్టణ కేంద్రంలో ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన మధ్యాహ్నం యాదాద్రి బువనగిరి జిల్లాలోకి ప్రవేశిస్తున్నది, జనగామ నియోజకవర్గం పెంబర్తి గ్రామం నుండి ఆలేరు నియోజకవర్గం గుండ్లగూడెం మీదుగా ఆలేరు పట్టణానికి చేసుకుంటుందని పాదయాత్ర మొదలైనప్పటికీ నుండి 45 వ రోజు నాటికి యాదాద్రి జిల్లాలోకి ప్రవేశిస్తున్నది ఆరు




రోజులపాటు ఆలేరు, కొలనుపాక, రఘునాథపురం, యాదగిరిగుట్ట, భువనగిరి, పోచంపల్లి గ్రామాల్లో కార్నర్ మీటింగ్స్ కొనసాగుతుందని, ఆలేరు మున్సిపల్ పరిధిలో అండర్‌పాస్ రైల్వే బ్రిడ్జిని పరిశీలిస్తామని, గ్రామశాఖ అద్యక్షులు కార్యదర్శులు మహిళలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నిరవధిక సమ్మె

### మద్దతు తెలిపిన సీఐటీయూ నాయకులు

పెన్‌ఫహాడ్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ప్రొబేషన్ పీరియడ్ 4 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ సర్వీస్ రెగ్యులర్ చేయాలని గత కొద్ది రోజులుగా రాష్ట్రం సంఘం పిలుపు మేరకు వివిధ కోణాల్లో పంచాయితీ కార్యదర్శులు నిరసనలు చేపట్టినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో శుక్రవారం నుండి మండల పరిషత్ కార్యాలయం వద్ద నిరవదిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని మద్దతు తెలిపి మాట్లాడుతూ జేపీఎస్‌లను వెంటనే రెగ్యులర్ చేయాలని 4 సంవత్సరాల ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని ఒపీఎస్‌లని లుగా రెగ్యులర్ చేయాలని చనిపోయినా జేపీఎస్‌ల కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని వారి కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని గత నాలుగు సంవత్సరాలుగా గ్రామాల



అభివృద్ధికి పాటుపడుతున్నటువంటి పంచాయితీ కార్యదర్శిల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు చేస్తున్న సమ్మెకు సీఐటీయు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆయన అన్నారు. ఈ సమ్మెలో మండల కార్యదర్శుల సంఘం అద్యక్షులు దరావత్ రమేష్‌నాయక్, ఉపాద్యక్షులు ఎగ్గడి దివ్యబారతి, ప్రధాన కార్యదర్శి సతీష్, విజయ్, రమేష్, చంద్రశేఖర్, అఖిల్, సోమయ్య, సంజయ్, శివ, రాజేస్, కవిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 28 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు జటంగి శంకర్ తల్లి హమాలి వాడకు చెందిన జటంగి రాణమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందగా ఆమె మృతి పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపాన్ని తెలిపారు. జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు నార్కట్‌పల్లి ఎంపిటిసి-3 పాశం శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కలిగిస్తూ రూ.10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కాంగ్రెస్ నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్‌కె.సమ్మద్, యూత్ కాంగ్రెస్ నాయకులు తొగురవెల్లి నాగరాజు, జిల్లా చిన్న, సూరబోయిన ప్రసాద్, పెద్దింటి అనిల్ రెడ్డి, రెడ్డిపల్లి వెంకన్న, నరేష్, దాసరి శివరాం, సలీం, అఖిల్ లు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. నార్కట్‌పల్లి మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆమె మతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 28 ప్రభాతవార్త



మండలంలోని నెమ్మాని గ్రామంలో ఎస్‌డిఎఫ్ నిధులతో సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ గంట్ల నర్సిరెడ్డి ప్రారంభించారు. గ్రామంలో అన్ని వార్డుల్లో కూడా సిసి రోడ్డు వేయించడానికి కషి చేస్తున్నామని ఆయన అన్నారు. కార ్యరకమంలో ఉప సర్పంచ్ బుర్రి యాతయ్య, వార్డు సభ్యులు గంట్ల యాదగిరి రెడ్డి, ఇతర వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాను కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

మాడ్గులపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



మాడ్గులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామపంచాయితీ పరిధిలోని దేవతల బావిగూడెంలో సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రంలో హమాలీగా పనిచేస్తున్న సీత్యాతండా గ్రామానికి చెందిన రమావత్ జాను వడదెబ్బతో ఇటీవల మృతిచెందిన విషయం విధితమే. సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ గడ్డం స్ఫురధర్ రెడ్డి అందించిన రూ.50వేల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఇరుగు వెంకటయ్య, బొమ్మకల్ సర్పంచ్ మారుతి వెంకట్‌రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాను కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా నిలిచి ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో సీత్యాతండా గ్రామ పంచాయితీ సర్పంచ్ వాంకుడోతు సుధాకర్ నాయక్, సల్కునూరు సహకార సంఘం వాకిటి నరేష్, డైరెక్టర్లు పల్లె భిక్షం, హరికృష్ణగౌడ్, వెంకటయ్య, లింగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిరసన ర్యాలీకి తరలివెళ్లిన మండల నాయకులు

వేములపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త

నిరుద్యోగ నిరసన ర్యాలీలో పాల్గొనేందుకు వేములపల్లి మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో కార్లు బైకులతో బయిలుదేరి వెళ్లారు. ర్యాలీని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంతారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నాయకులు పొదిల వెంకన్న, తంగెళ్ల సత్తిరె బొంగర్ల వినోద్, పుట్టల కొమ్ము వెంకన్న, బొంగర్ల గిరి, పుట్టల లలిత మట్టయ్య, పాదూరి కిరణ్‌రెడ్డి, సతీష్, వెంకటరెడ్డి, పగడాల నాగేష్, పుట్టల వెంకన్న, తిరుపతి, సైదులు, పుట్టల గిరి, ఎంఎ ఫసి, సజ్జు జావిద్, చంటి అశోక్, నవీన్ రెడ్డి, వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లచ్చయ్య లేని లోటు కుటుంబానికి తీరనిలోటు

పెన్‌పహాడ్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ నాయకులు నక్క లచ్చయ్య మృతి ఆయన కుటుంబానికి తీరనిలోటని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు నక్క లచ్చయ్య గుండె పోటుతో మృతి చెందగా ఆయన మృత దేహానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, సూర్యాపేట జెడ్‌పీటీసీ జీడి బిక్షం, మండల పార్టీ అద్యక్షులు దొంగరి యుగేందర్, సింగిల్ విండో చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగ రావు, మామిడి అంజయ్య, మండల యూత్ అద్యక్షులు అనంతుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కాంటాలు వేగవంతం చేయాలి: శేషగిరిరావు

పెన్‌ఫహాడ్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:



కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేగవంతం చెయ్యాలని తహసీల్దార్ శేషగిరిరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగులపాటి అన్నారం బ్రిడ్జి గ్రామంలో పీఎసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. అకాల వర్షాల దృష్ట్యా రైతులు ఇబ్బందులు పడకుండా కాంటాలు వేసి, వేసిన ధాన్యాన్ని లారీల ద్వారా మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ ధైద స్వప్న, సీఈఓ సైదులు, సిబ్బంది వీరారెడ్డి, రైతులు జటంగి సైదులు, మేకల నర్సయ్య, నెమ్మాది నవీన్, కలం చెరువు నాగయ్య, నాగలింగం, తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన వేముల

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 28 ప్రభాతవార్త



ఇటీవలి రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న నార్కట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షమయ్యను ఆయన నివాంలో కలుసుకుని ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు మాజి శాసన సభ్యులు వేముల వీరేశం. పట్టణంలోని 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం నాయకులు జటంగి శివకుమార్ మాతృమూర్తి జటంగి రాణమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మృతదేమానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట తొండల్‌వాయి సర్పంచ్ బింగి కొండయ్య, చిన్నతుమ్మలగూడెం సర్పంచ్ దాసరి రాజు, బిఆర్ఎస్ నాయకులు గాయం శ్యాం సుందర్ రెడ్డి, సట్టు సత్తయ్య, వేముల నర్సింహ్మ , మట్టిపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి "చేయూత"గా ఆర్థిక సాయం

నార్కట్‌పల్లి, ఎప్రిల్ 28 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి గ్రామంలో 13వ వార్డుకు చెందిన జటంగి రాణమ్మ ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందడంతో చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్ శుక్రవారం ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఖర్చుల నిమిత్తం ఆమె కుమారునికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి నేనున్నానే భరోసాను కల్పించారు. ఆయన వెంట యువజన నాయకులు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల అభివృద్ధికి రూ.24 లక్షలు మంజూరు

### - ఎంపిపి భూక్య గోపాల్

*నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలోని రెండు ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్యకేంద్రాలలో అభివృద్ధి పనుల నిమిత్తం రూ.24 లక్షలు మంజూరైనట్లు నేరేడుచర్ల ప్రాధమిక ఆరోగ్యకేం ద్రం జన ఆరోగ్యసమితి సభ్యులు, పాలకవీడు ఎంపిపి భూక్యగోపాల్ తెలిపారు. శుక్రవారం నేరేడుచర్ల పిహెచ్‌సిలో జరిగిన జన ఆరోగ్యసమితి సమావేశంలో మాట్లాడారు. నల్ల గొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో సిఎస్ఆర్ నిధుల నుండి నేరేడుచర్ల ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో సమావేశ మందిర నిర్మాణానికి రూ.12 లక్షలు, అలాగే ప్రాధమిక ఆరోగ్యకేంద్రం పెంచికల్‌దిన్నలో చేపట్టనున్న అభివృద్ధి పనుల నిమిత్తం రూ.12 లక్షలు మంజూరైనట్లు త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. నేరేడుచర్ల ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో వైద్యసేవలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. ఆరోగ్యకేంద్రం వైద్యా ధికారి నాగిని మాట్లాడుతూ ప్రస్తుత ం ఆరోగ్య మహిళ కంటి వెలుగు కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నా యన్నారు. గత 8వారాలలో 499 మంది మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించామని వీరిలో ఒక మహిళకు బ్రెస్ట్ క్యాన్సర్, ఇంకొక మహిళకు సర్వైకల్ క్యాన్సర్, మరో మహిళకు థైరాయిడ్ క్యాన్సర్ లక్షణాలను గుర్తించామని మెరుగైన చికిత్స నిమిత్తం సూర్యపేట జిల్లా ఆస్పత్రికి పంపించామన్నారు. జనవరి 19 నుండి ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రాధమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని గ్రామాలలో 7124, పాలకవీడు మండలంలో 8776,మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేశామన్నారు. ఈ సమావేశంలో తహసిలా ్దర్ సరిత, ఎంపిడివో శంకరయ్య, సూపరిండెంట్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



## పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

### - టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్

*హుజూర్‌నగర్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో నిరుపేదలందరికీ ఇండ్ల స్థలాలతోపాటు ఇండ్లు మంజూరు చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆరీ ్డవో కార్యాలయం డిఏవో ప్రకాశ్‌కు అందించారు. అనంతరంవెంకటేశ్వర్లుగౌడ్ విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల మేరకు నిరుపేదలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వకపోవడంతో ప్రజలలో టిఆర్ఎస్ ప్రభుత్వంపై వ్యతిరేకత నెలకొందన్నారు. ఇచ్చిన వాగ్దానాల మేరకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు రాజకీయ జోక ్యం లేకుండా గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి పేద ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అంతేగాకుండా గ్రామపంచాయితీలలో గ్రామపంచాయితీ సిబ్బందితో వెట్టిచాకిరి చేయిస్తున్న ప్రభుత్వం వారికి నెల నెలా వేతనాలు విడుదల చేయకపోవడంతో వారి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఉందన్నారు. వెంటనే గ్రామపంచాయితీ సిబ్బంది వేతనాలు విడుదలచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి, బిసిసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లుగౌడ్, ఎస్సీ సెల్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కస్తాల కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.



## తొండ ఐకెపి కేంద్రంలో తూకంలో మోసాలు

*తిరుమలగిరి 28 ప్రభాతవార్త*


తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో సెర్ఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో మోసం చేశారని రైతులు శుక్రవారం కాంటాలను నిలిపివేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన సెర్ఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజు మాదిరిగానే ధాన్యం బస్తాలు కాంటాలు వేశారని రైతులు వేల్పుల ముత్తయ్య ధాన్యం తూకం వేసే సమయంలో బస్తా నిండుగా రావడంతో అనుమానం వచ్చి కాంటాలు నిలిపివేశామని తూకం వేసిన బస్తాలను మరో కాంటా వేయగా ఒక్కొక్క బస్తా 47 కేజీలు తూకం వచ్చిందని కేంద్రం నిర్వాహకులు తూకంలో మోసం చేశారని లారీ లోడింగ్ సమయంలో బస్తాకు 2 రూపాయలు రైతుల నుండి వసూలు చేస్తున్నారని కేంద్ర నిర్వాహకులు హామాలీలు ఒక్కొక్క రైతు నుండి బస్తా చొప్పున ధాన్యాన్ని వసూలు చేస్తున్నారని చెప్పారు. ఈ విషయాన్ని తహసీల్దార్ రమణరెడ్డికి ఫిర్యాదు చేయడంతో కేంద్రానికి వెళ్లి జరిగిన మోసాన్ని పరిశీలించి తూకం వేసిన బస్తాలను మళ్లీ తూకం వేయించారు. లారీ లోడింగ్ సమయంలో రైతుల నుండి 2 రూపాయలు వసూలు చేయవద్దని ఎవరు కూడా రైతుల వద్ద నుండి ధాన్యం తీసుకోవద్దని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, సమ్మయ్య, ముత్తయ్య, పేరటి కొమురయ్య, బండారు వెంకన్న, ధరావత్ కిషన్, మహేందర్, మధు తదితరులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి 28 ప్రభాతవార్త*

మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన వారికుటుంబాలను ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శుక్రవారం పరామర్శించారు. మామిడాల గ్రామానికి చెందిన సర్పంచ్ బెడిద కరుణాకర్ సోదరుడు మల్లిఖార్జున్ ఇటీవల మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జలాల్‌పురం గ్రామంలో శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయ చైర్మెన్ ముత్తినేని సత్యం తండ్రి రాజేశం ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తొండ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు వేల్పుల సత్యరాములు, పోరేళ్ల లింగయ్య, లోడే సోమయ్యలు ఇటీవల మృతి చెందంతో వారివారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని 5వ వార్డు అధ్యక్షులు బండారు సత్యనారాయణ మాతృమూర్తి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. 7వ వార్డు కౌన్సిలర్ కేసిడి సరళ భర్త యాదవరెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రఘునందన్‌రెడ్డి, ఎంపిపి స్నేహలత, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్, తెడ్డు భాస్కర్, దూపటి రవి, కిష్టునాయక్, చిరంజీవి, యాకుబ్ తదితరులు ఉన్నారు.



## అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యం

*తిరుమలగిరి 28 ప్రభాతవార్త*

అంధత్వ నివారణే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని మున్సిపాల్టీ వైస్ చైర్మెన్ రఘునందన్‌రెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలత రాముగౌడ్ అన్నారు. శుక్రవారం మున్సిపాల్టీ పరిధిలోని 15వ వార్డులో ప్రాథమిక పాఠశాలలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో అంధత్వ నివారణ కొసం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరాలు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ

## డిమాండ్ల సాధన కొరకు పోరాడుదాం

*త్రిపురారం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:*

జెపిఎస్ మరియు ఓపిఎస్ జెఎసి తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు ఐక్యంగా పోరాడుదామని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు



పొరుగు సేవల పంచాయితీ కార్యదర్శుల ఐక్య కార్యచరణ కమిటి సభ్యులు పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శుక్రవారం నుండి జెపిఎస్ అండ్ ఓపిఎస్‌లు మండల పరిషత్ కార్యాలయం ముందు శాంతియుత నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ గత నాలుగేండ్ల క్రితం నోటిఫికేషన్ ద్వారా అర్హతకుంది నేరుగా ఉద్యోగాలు సాధించిన తమ సర్వీసులను క్రమబద్ధీకరించాలని, ప్రస్తుత ప్రొబేషనరీ పీరియడ్‌ను సర్వీస్ కాలంగా గుర్తించి ఓపిఎస్‌లను జిపిఎస్‌కె గుర్తించి రెగ్యులర్ చేయడంతో పాటు విధి నిర్వహణలో మరణించిన వారికి నష్ట పరిహారం చెల్లించటంతో పాటు వారికుటుంబంలో అర్హులైన వారిని కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పించడంతో పాటు 317 జీవో కింద నష్టపోయిన వారికి న్యాయం చేయడంతో పాటు పరస్పర స్పౌజ్ బదిలీలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు జి.అవినాష్, సతీష్‌రెడ్డి, ప్రసాద్, మమత, జ్యోతి, అనూష, పరంధాములు, రామయ్య, అరుణ, బిక్షనాయక్, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాస్ ఝాన్సీ, వసుందర, వాణి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ నిరసన ర్యాలీకి భారీగా తరలి వెళ్ళిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

*త్రిపురారం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:*

టిపిసిసి ఆధ్వర్యంలో నల్లగొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఆవరణలో నిర్వహించే నిరుద్యోగ నిరసన ర్యాలీకి మండల కేంద్రంలోని



కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం భారీగా తరలి వెళ్లారు. బ్లాక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ముడిమాళ్ళ బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లోని నిరుద్యోగ యువత పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు మిర్యాలగూడ నాగార్జునసాగర్ రహదారిపై భారీ మోటార్ సైకిల్ నిర్వహించి కాంగ్రెస్ జెండాలు చేతపూని జై కాంగ్రెస్ జై రేవంత్ అంటూ నిరసన ర్యాలీకి బయలుదేరారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపిఅవిరెండ్ల మట్టయ్య, ఎంపిటిసి గట్టు యాదగిరి, జిల్లా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి ఆలంపల్లి జానయ్య, నాయకులు అనుముల వెంకట్‌రెడ్డి, బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, రాజారాంసింగ్, ఎస్.కె.హుస్సేన్, సర్పంచ్‌లు అవిరెండ్ల వీరయ్య, నామరాజు, పార్టీ మండల గ్రామ అనుబంధ సంఘాల బాధ్యులు పద్మ, కూరపాటి సైదులు, బాలకృష్ణ కోటసైదులు, కృష్ణ, కిషన్ నాయక్, ఉషా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల పట్టణ యువజన కాంగ్రెస్ కమిటి రద్దు

### - నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్కడపు మహేష్‌గౌడ్

*నేరేడుచర్లటౌన్ ఏప్రిల్ 28 ప్రభాతవార్త*

నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశానుసారం గురువారం జరిగిన యువజనకాంగ్రెస్ నూతన కమిటి అధ్యక్షులు, కమిటి తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు హుజూర్‌నగర్ నియోజకవర్గ యువజ న కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రతిక ప్రకటనలో తెలిపారు. నేరేడుచర్ల పట్టణ నూతన కమిటి ని, అధ్యక్షుడిని ఎన్నిక ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో జరుగనున్నట్లు తెలిపారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## -భువనగిరి పట్టణమంతా కొనసాగుతున్న పెండింగ్ పనుల అభివృద్ధి

*భువనగిరి, ప్రభాతవార్త :*



స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి భువనగిరి పట్టణ అభివృద్ధిపై ప్రధాన దృష్టి పెట్టారు. ఎన్నో ఏళ్ళుగా పాలకులు, అధికారులు పట్టించుకోని డ్రైనేజ్ రోడ్లు, రోడ్ల వెడల్పు, జూనియర్ కళాశాల గ్రౌండ్ తదితర ఎన్నో అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో గత కొంతకాలంగా పూర్తి సమయాన్ని పట్టణానికి కేటాయించారు. పట్టణానికి ప్రధాన మార్కెటన అయినా చిన్న గంజి, పెద్ద గంజి వ్యాపార మార్కెట్ యార్డ్‌కు జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు వందలాది మంది వస్తూ వెళ్తుంటారు. ఈ మార్కెట్ యార్డ్ అంతా రోడ్లు డ్రైనేజ్ పూర్తిగా ధ్వంసం కావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా కిసాన్ నగర్‌లోని సబ్ రిజిస్ట్రర్ కార్యాలయ రోడ్లు పూర్తిగా దెబ్బతిని గుంతలమయం అయిపోయింది. ప్రతిరోజు వందలాది మంది ద్విచక్ర వాహనాలలో సబ్ రిజిష్టర్ కార్యాలయం విద్యుత్ కార్యాలయం ఆ ప్రాంతంలో ఉండే నివాసులు ప్రయాణం చేస్తుంటారు. వారంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దేనికి వ్యవస్థ సైతం పూర్తిగా ఎక్కడికి ఇక్కడ తెగిపోయి మురికి నీరు రోడ్ల మీదనే ప్రవహిస్తుంది. 17,34వ వార్డులో పలు సమస్యలు పరిధిలో ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో యుద్ధ ప్రాతిపదికన మార్కెట్ యార్డ్‌లో బీటీ రోడ్డు కిసాన్ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టారు. ఆ పనులన్నింటిని ఎమ్మెల్యే దగ్గరుండి పరిశీలించి అధికారులకు కాంట్రాక్టర్‌లకు తగు సూచనలు, సలహాలు ఇస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. గత 100 సంవత్సరాలుగా కొనసాగిన రహదారి బంగ్లా స్థలంలో ప్రజలకు ఉపయోగ పడే విధంగా సమీకృత మార్కెట్ షాపింగ్ మాల్ నిర్మాణం, ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో అధునాతన పద్ధతులలో ఆట స్థలాల ఏర్పాటు ముందు వరుసలో షాపింగ్ నిర్మాణంకు శ్రీకారం చుట్టారు. పట్టణానికి నడిబొడ్డు పాత ఊరైన చమ్మ చౌరస్తా శంకరయ్య హోటల్, హైద్రాబాద్ చౌరస్తా వరకు గల రోడ్డు డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా మార్చేసి పైపులైన్ ద్వారా పకడ్బందీగా నిర్మాణం చేశారు. దీంతో గల్లీ రోడ్డు అయినా చౌరస్తా రోడ్డు ప్రభుత్వం రెండు వైపులా పెరిగి వాహనాలు ఇటువంటి ఇబ్బందులు లేకుండా ప్రమాదాలు జరగకుండా వెళ్తున్నాయి. మరి ఎన్నో అభివృద్ధి చేయాల్సిన పనులు పట్టణంలో మిగిలి ఉన్నాయి. వాటన్నింటిని గుర్తించిన ఎమ్మెల్యే మూడు నెలల్లో పూర్తి చేసి పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలని అభివృద్ధిని పరుగులు పెటిస్తున్నారు. శుక్రవారం జరుగుతున్న పనులను ఎమ్మెల్యే ఆ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఆయన వెంట పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు ఏ.వీ.కిరణ్‌కుమార్, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ చెన్న స్వామి, మహేష్, పార్టీ నాయకులు, గోమారి సుధాకర్‌రెడ్డి, రాచమల్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి సేవలో జగిత్యాల ఎస్పీ



*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త ::*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్ ఐపీఎస్ కుటుంబసమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయంలోకి రాగానే దేవస్థాన పరిసరాలను చూస్తూ మంత్రముగ్ధులయ్యారు. అనంతరం ప్రధాన ఆలయం చుట్టూ ప్రదక్షణ గావించి ప్రధాన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

# రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే లారీలను పంపాలి

## - అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు



*దామరచర్ల ఏప్రిల్ 28 ప్రభాతవార్త*

ఐకెపి సెంటర్లలో కాంటాలు వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేందుకు లారీలను ఏరా ్వటు చేయడంలోనిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదంటూ అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని తెట్టెకుంట, బొల్లిగుట్టతండా ఐకెపి సెంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని కాంటా వేయడం గానీ, తూకమైన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు, తరలించిన ధాన్యాన్ని ఆయా మిల్లులు వెంటనే దిగుమతి చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని, మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతి ఒక్కరు బాధ్యతగా ధాన్యం కొనుగోళ్లకు సహకరించాలని అన్నారు. ఎలాంటి సమస్యఉన్నా టోల్ ఫ్రీనెంబర్‌కు సమాచారం అందించి రైతులు తమ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి నాగేశ్వరరావు, సివిల్ సప్లయ్ డిటి మహేందర్‌రెడ్డి, నాయబ్ తహసిల్దార్ ఖాదర్, ఆర్ఐ సతీష్ తదితరులున్నారు.

# ప్రొబేషన్ పీరియడ్ పూర్తయిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులు

**రెగ్యులరైజేషన్ కోసం నిరీక్షణ**
**చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు**
**పర్మినెంట్ చేయాలని విన్నపం**
**మూడేళ్ల ప్రొబేషనరీతోనే నియామకాలు**

*నల్లగొండ టౌన్, ఏప్రిల్ 28 . ప్రభాతవార్త*

ప్రభుత్వం 2019లో జూనియర్ ప ంచాయితీ కార్యదర్శుల నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చింది. పోటీ పరీక్షను నెగిటివ్ మార్కింగ్ విధానంలో నిర్వహించి రాష్ట్రంలో 9355 మంది జూనియర్ పంచాయితీ కార్యదర్శులను నియమించింది. మొదట మూడేళ్ల ప్రొబేషనరీ పెట్టి రూ. 15 వేల చొప్పున జీతం చెల్లించింది. ప్రొబేషనరీ ముగిసిన తరువాత తమను పర్మినెంట్ చేయాలని కార్యదర్శులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. దీంతో సీఎం కెసిఆర్ గత అసెంబ్లీ సమావేశాల్లో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల వేతనాలను రూ. 15 వేల నుండి రూ. 28,719లకు పెంచి పర్మినెంట్ చేయకుండా ప్రొబేషనరీ పీరియడ్‌ను మరో ఏడాది పొడిగించారు.

**పని ఒత్తిడితో సతమతం:**

గ్రామపంచాయితీలో ప్రభుత్వ పథకాల అమలు, హరితహారం, శానిటేషన్, జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీ, ఆస్తి మార్పిడి సర్టిఫికెట్లు, దుకాణాల లైసెన్స్‌లు, ఉపాధి పనులు, విపత్తు నిర్వహణ తదితర పనులను ప్రభుత్వం పంచాయితీ కార్యదర్శులకే అప్పగించింది. పని ఒత్తిడి పెరగడంతో కొందరు ఉద్యోగాలకు రాజీనామా చేయగా, వారి స్థానాల్లో ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని నియమించి వేతనాలు చెల్లిస్తున్నారు. తమకు ప్రొబేషనరీ కార్యదర్శులతో సమానంగా వేతనాలివ్వాలని ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులు కోరుతున్నారు. జిల్లాలో 353 జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు. ఇందులో 303 మంది నాలుగేళ్ల ప్రొబేషనరీ పీరియడ్‌ను పూర్తి చేసుకున్నారు. ఈ నెల 11తో నాలుగేళ్ల ప్రొబేషనరీ పీరియడ్ పూర్తి అయిందని, ఇప్పటికైనా తమను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. లేదంటే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరిసు ్తన్నారు. ప్రైవేట్ పరిశ్రమల్లో వేలాది రూపాయల జీతం వదులుకుని జూనియర్ పంచాయితీ కార్యదర్శులుగా ఉద్యోగాలు పొందారు. సాధారణంగా ఏ ప్రభుత్వ ఉద్యోగానికైనా రెండేళ్ల ప్రొబేషనరీ పీరియడ్ ఉంటే జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు మాత్రం నాలుగేళ్లు విధించారు. అది ఈ నెల 11తో ముగిసింది. అయినా పర్మినెంట్ చేయకపోవడంతో ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ హక్కుల సాధనకు గత బుధవారమే ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చారు. జూనియర్ పంచాయితీ కార్యదర్శుల ప్రొబేషనరీ పీరియడ్ పూర్తి అయినా పర్మినెంట్ చేయడం లేదు. దీంతో వారు చాలీచాలని వేతనాలతో నెట్టుకొస్తున్నారు.

# మహనీయుల విగ్రహాలు త్యాగాలు, కీర్తిప్రతిష్టలకు ప్రతీకలు

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త*

దేశ ఔన్నత్యానికి కృషి చేసిన మహనీయుల విగ్రహాలను ప్రతి గ్రామంలో నెలకొల్పడం వల్ల వారి త్యాగాలు, కీర్తిప్రతిష్టలకు ప్రతీకగా నిలుస్తాయని దళిత కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు మాస్టార్ జీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌గౌడ్‌లు అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో అంబేద ్కర్ మెమోరియల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ సంఘం ఆవరణలో నెలకొల్పిన భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలను గురువారం రాత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహాలకు గజమాలలు, పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అంబేద్కర్ మెమోరియల్ యూత్ అధ్యక్షుడు బుస్సు మధుసూదన్ అధ్యక్షతన నిర్వహించిన సభలో మాస్టార్ జీ మాట్లాడుతూ దళితుల బతుకులు మారాలంటే విద్యతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరు చదువుకుంటేనే జీవితంలో మార్పు వస్తుందని చెప్పారు. మహనీయుల చరిత్రను అన్ని వర్గాల వారు తెలుసుకోవాలన్నారు. బాల్యం నుండి వివక్షను ఎదుర్కొంటూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి బాబాసాహెబ్ అంబేద ్కర్ అని, అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి జగ్జీవన్‌రామ్ అని వారు చేసిన సేవలను కొనియాడారు. డాక్టర్ చెరుకు సుధాకర్ మాట్లాడుతూ దేశానికే వెలుగులు నింపిన మహనీయులు అంబేద్కర్, జగ్జీవన్‌రామ్‌లు అన్నారు. వ్యవస్థ నిర్మాణానికి రాజ్యాంగ రచనలు కీలకపాత్ర పోషించడం గొప్ప



విషయమన్నారు. అంబేద్కర్ ఒక కులం కోసమే రాజ్యాంగం రాయలేదని అందరి బాగు కోసమే రాశారని తెలిపారు. దేశ ప్రజలందరూ ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించేలా పలు అంశాలను అంబేద్కర్ రాజ్యాంగంలో రూపొందించారన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఆరువేలకు పైగా కులాలు ఏర్పడినా 75 ఏళ్ల క్రితమే అందరికీ ఆమోదయోగ్యమైన రాజ్యాంగాన్ని రచించినట్లు గుర్తు చేశారు. దేశంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, దళిత వర్గాల ప్రజలు వివక్షకు గురవుతున్నారని, రాజ్యాధికారంలో వారు భాగస్వామ్యమైనప్పుడే సమసమాజ నిర్మాణం అవుతుందని తెలిపారు. అంబేద్కర్‌ను రాజకీయం చేయకుండా ఆయన సిద్ధాంతాలె, ఆలోచనలు ముందుకు తీసుకెళ్తూ ఆయన చేసిన సేవలను కొనియాడాలన్నారు. అంతకు ముందు గ్రామంలో యూత్ సభ్యులు ర్యాలీ నిర్వహించారు. సురేష్ మహాజన కళాబృందం వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట, పాటలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విగ్రహ దాతలు రత్నం పుష్పమ్మ నర్సింహ, చెరుకుపల్లి సాయిలు పార్వతమ్మ దంపతులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ, సామాజిక ఉద్యమ నాయకులు కట్టెల శంకర్, సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, ఎంపిటిసి దుబ్బ పద్మకుమారస్వామి, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దుబ్బ విఘ్నేశ్వర్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి మేడి శంకర్, సంఘం సీనియర్ నాయకులు కిషన్, నరసింహ, రాములు, యాదయ్య, భిక్షపతి, లక్ష్మయ్య, నరేందర్, శంకర్, లింగస్వామి, శివలింగం, నాగరత్నం, కమిటీ సభ్యులు కాసర్ల రాజు, చెరుకుపల్లి బాబు, జిల్లా వెంకట్, రెడపాక చంద్రశేఖర్, బుస్సు వేణు, రత్నం వినోద్‌కుమార్, కురుమతి లింగస్వామి, నాయకులు బుస్సు శ్రీనివాస్, బుస్సు శ్రీకాంత్, వరప్రసాద్, రవి, లింగస్వామి, వెంకట్, ఆనంద్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు